



visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం | 18 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 84

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ అష్టమి రా.1.06, రేవతి ఉ.8.30 వ్యర్థం తె.3.29 నుండి 5.00 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు


## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



5 లో

- 1,628 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు
- అమ్మకాల ఒత్తిడికి గురైన బ్లూచిప్ కంపెనీల షేర్లు
- 460 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా వివేక్ రామస్వామి



6 లో

- తొలి ప్రైమరీ పోరులో విజయంతో మాజీ అధ్యక్షుడు ట్రంప్ వర్గం ఫుల్ జోష్
- పోటీ నుంచి వైదొలగి పూర్తి మద్దతు ప్రకటించిన వివేక్
- న్యూ హాంప్‌షైర్‌లో ట్రంప్‌తో కలిసి ప్రచారం

# ప్రమాదం అంచున చైనా



6 లో

- కరోనా జాతికి చెందిన ప్రమాదకర వైరస్‌పై ప్రయోగాలు..?
- కరోనా తదుపరి ఆర్థిక పతనం నుంచి ఇప్పుడే కోలుకుంటున్న దేశం
- సార్స్-కోవిడ్-2కు చెందిన జిఎక్స్‌పి2వి అనే ఉపరకంపై చైనా శాస్త్రవేత్తలు ప్రయోగాలు
- ఈ ప్రమాదకర ఉపరకం మరణాల రేటు 100 శాతం!
- ప్రపంచదేశాలపై జీవాయుధంగా ప్రయోగించాలని వ్యూహం

*ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి పుట్టుక రహస్యం ఇప్పటికీ వీడనేలేదు. ఈ వైరస్‌ను చైనా నే సృూష్టించిందని, దాన్ని ప్రపంచదేశాలపై జీవాయుధంగా ప్రయోగించాలని భావించిందనే విశ్లేషణలు వ్యక్తమయ్యాయి. డ్రాగన్ మాత్రం వీటిని ఎప్పటికప్పుడు కొట్టిపారేస్తూనే ఉంది. ఏదేమైనా కొవిడ్ భయాల నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం కుదుటప డుతోంది. ఈ క్రమంలోనే మరో ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. కరోనా జాతికి చెందిన మరో ప్రమాదకర వైరస్‌పై బీజింగ్ ప్రయోగాలు చేస్తున్నట్లు అంతర్జాతీయంగా మీడియా కథనాలు వెలువడుతున్నాయి. దాని మరణాల రేటు 100 శాతంగా ఉన్నట్లు తెలుస్తోంది. వుహాన్‌లో జరిపిన ఓ అధ్యయనంతో ఈ విషయం బయటపడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.*

## కేఆర్ఎంబీ చేతికి నాగార్జున సాగర్ భద్రత

- సాగర్ ప్రాజెక్టు నిర్వహణపై జలశక్తిశాఖ సమీక్ష
- పాల్గొన్న రెండు రాష్ట్రాల అధికారులు



6 లో

# జరగని విచారణ

- ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నచంద్రబాబు
- ఈ కేసులో ధర్మాసనం కూర్చోవడం లేదని ప్రకటించిన జడ్జి
- దీంతో విచారణ జరగలేదన్న ధర్మాసనం
- విచారణ తేదీని తరువాత ప్రకటిస్తామని ప్రకటన
- గత ఆదేశాలు మళ్లీ విచారణ జరిగే వరకూ అమల్లో ఉండే అవకాశం

ఫైబర్ నెట్ కోసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరగలేదు. ఈ పిటిషన్ జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ముందుకు రావాల్సి ఉంది. అయితే ఈ రోజు ధర్మాసనం కూర్చోవడం లేదని జస్టిస్ అనిరుద్ధబోస్ ప్రకటించారు. మరో విచారణ తేదీని ప్రకటిస్తామన్నారు.



2 లో

## పవన్ కల్యాణ్‌ను కలిసిన కొణతాల రామకృష్ణ



2 లో

- త్వరలో జనసేనలోకి
- చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల
- నేడు పవన్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకున్న వైనం
- అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేయడంపై కొణతాల ఆసక్తి!

# మేనిఫెస్టోకు కాంగ్రెస్ కసరత్తు

- సూచనలివ్వాలంటూ ప్రజలకు పిలుపు
- రూపకల్పన కోసం సిద్ధమైన పి.చిదంబరం కమిటీ
- ప్రజల నుంచి సలహాల సేకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

*ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. పార్టీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు చేర్చా లనే విషయంపై కసరత్తు చేస్తోంది. దీని రూపకల్పనలో భాగస్వాములు కావా లంటూ ప్రజలకు పార్టీ పిలుపునిచ్చింది. మేనిఫెస్టోను రూపొందించేందుకు ఏర్పాటుచేసిన కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.*




2 లో

# పెట్టుబడుల వెల్లువ

- తెలంగాణలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు
- ఉపాధి రంగానికి ఊతం
- అదానీ భారీ పెట్టుబడులు
- సక్సెస్ బాటలో రేవంత్ రెడ్డి బృందం



3 లో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఆయన బృఎందం దావోస్లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు పర్యటనలో బిజీబిజీగా కొనసాగుతోంది. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు వస్తున్నాయి. దిగ్గజ గ్రూప్ అదానీ సంస్థ తెలంగాణలో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్ సర్కారుకు గవర్నర్ షాక్

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ లేనట్లే !
- ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించను
- కేసు పరిష్కారం అయిన తరువాతే నిర్ణయం
- తేల్చి చెప్పిన గవర్నర్ తమిళిసై



3 లో

గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ తమిళిశై సౌందరరాజన్ షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్కు గట్టి షాక్ తగిలినట్లయింది. దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలో బీఆర్ఎస్ మంత్రిమండలి తీర్మానం చేసింది.

## అంతా ఇంతే!




మీరు ఆయన్ని ఎన్నికల ప్రచారానికి పిలిచారా సార్

## అంబేద్కర్ విగ్రహం ఏపీకే కాదు దేశానికే తలమానికం

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



2 లో

*విజయవాడలో ఈనెల 19వ తేదీన 206 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోరారు. ట్విట్టర్ వేదికగా సీఎం జగన్ .విజయవాడలో మనందరి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేద్కర్ గ్గారి మహాశిల్పం రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం. ఇది స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్. చరిత్రను తిరగరాసేలా, మరెందరికో వందల సంవత్సరాల పాటు, స్ఫూర్తినిస్తుంది.*

## తెలంగాణ, ఏపీలకు ఐపీఎస్‌ల కేటాయింపు




6 లో

- తెలంగాణకు ఆరుగురు ఐపీఎస్‌ల కేటాయింపు
- ఏపీకి ముగ్గురు అధికారుల కేటాయింపు
- వీరంతా 2022 బ్యాచ్‌కు చెందిన అధికారులు

తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారులను కేటాయిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు ఆరుగురు, ఏపీకి ముగ్గురు అధికారులను కేటాయించారు.



# పవన్ కల్యాణ్‌ను కలిసిన కొణతాల రామకృష్ణ

● త్వరలో జనసేనలోకి ● చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల ● పవన్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకున్న వైనం ● అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేయడంపై కొణతాల ఆసక్తి!

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సీనియర్ రాజకీయ నాయకుడు కొణతాల రామకృష్ణ బుధవారం జనసేనాని పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. పవన్ కల్యాణ్ తో పలు అంశాలపై చర్చించిన కొణతాల త్వరలో జనసేనలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. వైసీపీ వ్యవస్థాపక సభ్యుల్లో కొణతాల రామకృష్ణ కూడా ఒకరు. అయితే, చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆయన హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ తో భేటీలో ప్రధానంగా ఉత్తరాంధ్ర సమస్యలనే ఆయన ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు స్థానం నుంచి బరిలో దిగాలని కొణతాల భావిస్తున్నట్టు సమాచారం. ఇవాళ పవన్ కల్యాణ్ తోనూ ఇదే అంశంపై చర్చించినట్టు తెలుస్తోంది. అన్నీ కుదిరితే ఈ నెలలోనే జనసేనలో చేరే అవకాశం ఉంది.

# మేనిఫెస్టోకు కాంగ్రెస్ కసరత్తు

● సూచనలివ్వాలంటూ ప్రజలకు పిలుపు ● రూపకల్పన కోసం సిద్ధమైన పి.చిదంబరం కమిటీ ● ప్రజల నుంచి సలహాల సేకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు




డిల్లీ: ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. పార్టీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు చేర్చాలనే విషయంపై కసరత్తు చేస్తోంది. దీని రూపకల్పనలో భాగస్వాములు కావాలంటూ ప్రజలకు పార్టీ పిలువునిచ్చింది. మేనిఫెస్టోను రూపొందించేందుకు ఏర్పాటుచేసిన కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. కమిటీ సభ్యులు ప్రతి రాష్ట్రంలోని ప్రజలతో సంప్రదింపులు జరిపి సూచనలు సేకరిస్తారని ఆయన తెలిపారు. ఇది ప్రజల మేనిఫెస్టో అని అన్నారు. సూచనల కోసం ఈమెయిల్, ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు చిదంబరం వెల్లడించారు. వీటి ద్వారా దేశవ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది నుంచి సూచనలు స్వీకరిస్తామన్నారు. మేనిఫెస్టో కోసం ఆవాజ్ భారత్‌కి ఎట్ఐఎన్‌సి.ఇన్ కు సలహాలు ఇవ్వొచ్చు లేదా ఆవా.జ్ భారత్‌కి ఎట్ఐఎన్‌సి.ఇన్ వెబ్‌సైట్‌లోలో నేరుగా అప్‌లోడ్ చేయవచ్చని పార్టీ తెలిపింది. దీనిపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించారు. కాంగ్రెస్ కేవలం పార్టీ కాదు.

ప్రజల గొంతుక. టాప్- డౌన్ విధాన రూపకల్పనను విశ్వసించదు. సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధానాలను తీసుకువస్తుంది. మేనిఫెస్టో ఎలా ఉండాలో సూచనల ద్వారా తెలియజేయండి అని పోస్టు పెట్టారు.

## అంబేద్కర్ విగ్రహం ఏపీకే కాదు
# దేశానికే తలమానికం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో ఈనెల 19వ తేదీన 206 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోరారు. ట్విట్టర్ వేదికగా సీఎం జగన్ .విజయవాడలో మనందరి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేద్కర్‌గారి మహాశిల్పం రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం. ఇది స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్. చరిత్రను తిరగరాసేలా, మరెందరికో వందల సంవత్సరాల పాటు, స్ఫూర్తినిస్తుంది. ఈనెల 19న జరిగే విగ్రహావిష్కరణకు అందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరుతున్నాను అంటూ వీడియోను పోస్టు చేశారు.

# జరగని విచారణ

● ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నచంద్రబాబు ● ఈ కేసులో ధర్మాసనం కూర్చోవడం లేదని ప్రకటించిన జడ్జి ● దీంతో విచారణ జరగలేదన్న ధర్మాసనం ● విచారణ తేదీని తరువాత ప్రకటిస్తామని ప్రకటన ● గత ఆదేశాలు మళ్లీ విచారణ జరిగే వరకూ అమల్లో ఉండే అవకాశం



న్యూఢిల్లీ : ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరగలేదు. ఈ పిటిషన్ జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ముందుకు రావాల్సి ఉంది. అయితే ఈ రోజు ధర్మాసనం కూర్చోవడం లేదని జస్టిస్ అనిరుద్ధబోస్ ప్రకటించారు. మరో విచారణ తేదీని ప్రకటిస్తామన్నారు. ఇంత కాలం ఈ పిటిషన్‌పై విచారణ చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై తీర్పు కోసం వాయిదా వేస్తూ వచ్చారు. క్వాష్ పిటిషన్‌పై ఇదే ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అయితే తీర్పులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో విస్తృత ధర్మాసనానికి పంపారు. ఈ కారణంగా బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పుడు విచారణ జరగకపోవడంతో గత ఆదేశాలు మళ్లీ విచారణ జరిగే వరకూ అమల్లో ఉంటాయని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు.

చంద్రబాబు దాఖలు చేసిన ఫైబర్ నెట్ కేసు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదాలు పడుతూ వస్తోంది. 17ఏ వర్తింపుపై చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్‌పై తీర్పు వచ్చాకే ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారిస్తామని ధర్మాసనం చెప్పింది. అప్పటివరకు చంద్రబాబును అరెస్టు చేయవద్దన్న నిబంధన కొనసాగుతుందని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేల ఎం. త్రివేది ధర్మాసనం పేర్కొంది. ఇప్పుడు క్వాష్ పిటిషన్ పై ధర్మాసనం తీర్పు ఇచ్చింది. కానీ ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేశారు. విస్తృత ధర్మాసనాన్ని సీజేఐ నిర్ణయించాల్సి ఉంది.

ఫైబర్ నెట్ కేసులో రూ.115 కోట్ల నిధులు దారిమళ్లించారని సిట్ దర్యాప్తులో తేలిందని సీఐడీ తెలిపింది. 2019లోనే ఈ కేసులో 19 మందిపై సీఐడీ కేసు నమోదు చేసినట్లు కోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఏ1గా వేమూరి హరి ప్రసాద్, ఏ2 మాజీ ఎండీ సాంబశివరావు ఉన్నారని పేర్కొంది. అయితే వేమూరి హరిప్రసాద్ చంద్రాబబుకు అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది. దీంతో ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు పాత్రను ఉన్నట్లు సీఐడీ అభియోగిస్తోంది. ఫైబర్ నెట్ కాంట్రాక్టును టెర్రా సాఫ్ట్ అనే సంస్థకు అక్రమ మార్గంలో టెండర్లు కట్టబెట్టారని సీఐడీ ఆరోపిస్తుంది. టెండర్ గడువు వారం రోజులు పొడిగించి ఈ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారని తెలిపింది. ఈ వ్యవహారంలో వేమూరి హరిప్రసాద్ కీలకం వ్యవహరించారని, బ్లాక్ లిస్ట్‌లో ఉన్న టెర్రా సాఫ్ట్‌కు టెండర్ దక్కేలా చేశారని సీఐడీ అభియోగించింది. ఫైబర్ నెట్ ఫేజ్-1లో రూ.320 కోట్లకు టెండర్లు వేయగా రూ. 115 కోట్ల అవినీతిని సీఐడీ అధికారులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఏపీ సివిల్ సప్లైస్‌కు నాసిరకం ఈ-పోస్ మిషన్లు పంపిణీ చేసినందుకు ప్రభుత్వం టెర్రా సాఫ్ట్‌ను గతంలో బ్లాక్ లిస్టు పెట్టింది. అనంతరం టెర్రాసాఫ్ట్‌ను బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన 2 నెలలకే ఈ సంస్థను లిస్ట్ నుంచి తొలగించారు అప్పటి అధికారులు. హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ కంపెనీతో కలిసి టెర్రాసాఫ్ట్ ఫైబర్ నెట్ కాంట్రాక్ట్ ను దక్కించుకుంది. అయితే హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ కంపెనీని నిబంధనలకు విరుద్ధంగా టెరాసాఫ్ట్ కాంట్రాక్ట్ నుంచి తొలగించిందని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనీల్ జైన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. రూ.115 కోట్లతో నాసిరకం మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఫైబర్ నెట్‌కు సరఫరా చేసినట్లు సీఐడీ కేసు నమోదు చేసింది. ఇదంతా చంద్రబాబు సూచనల మేరకే జరిగిందని సీఐడీ ఆరోపిస్తుంది.

## రాముడ్ని రాజకీయ
# సాధనంగా మార్చిన మోడీ



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈ దేశంలోని సర్వ మతాలు గౌరవించే శ్రీరాముడుని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. రాజకీయ లబ్ధి కోసం ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నదని ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి తీవ్రంగా విమర్శించారు. మోడీ పాలనలో దేశంలోని మేధావి వర్గం ప్రతిపక్ష రాజకీయవేత్తలు కలమెప్పి మాట్లాడలేని పరిస్థితి నెలకొన్నదని, రామరాజ్యం అంటే ఇదేనా అని మస్తాన్ వలీ ప్రశ్నించారు. బుధవారం విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో మీడియా సమావేశంలో మస్తాన్ వలీ మాట్లాడారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం అసంపూర్తిగా వున్న కారణంగా రాముడి విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభ కార్యక్రమానికి తమ పార్టీ హాజరు కావడం లేదని ఆయన తెలిపారు. పలువురు పీఠాధిపతులు కూడా హాజరు కావడం లేదని ఆయన పేర్కొన్నారు. దళితులు అణగారిన వర్గానికి చెందిన మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే నరేంద్ర మోడీ నోరు మెదపడం లేదని మస్తాన్ వలీ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నరేంద్ర మోడీకి తాకట్టు పెట్టారని, పార్లమెంటు సాక్షిగా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చిన ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించడం లేదని మస్తాన్ వలీ విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోతే, జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాలను తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలన మైను - వైను, ల్యాండ్ -స్కామ్ గా సాగుతుందని మస్తాన్ వలీ దుయ్యబట్టారు. మీడియా సమావేశంలో మస్తాన్ వలీ తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, మీసాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు బైపూడి నాగేశ్వరరావు, ఖుర్షీదా, షేక్ నాగూర్, బేగ్, అల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ఆవిష్కరణ



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయవాడలో ఈ నెల 19న ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహేబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ, సామాజిక సమతా సంకల్పం సభల కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి, రాష్ట్ర మంత్రులు మేరుగు నాగర్జున, ఆదిమూలపు సురేష్, ఎంపి నందిగం సురేష్, పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్, మొండితోక అరుణ్ కుమార్, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు ఆవిష్కరించారు.

**అంబేద్కర్ ఆశయాలను జగన్ అమలు చేస్తున్నారు : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**

దళిత,బడుగు, బలహిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. భిన్న సంస్కృతులు, భిన్న సాంప్రదాయాలు, భిన్న ఆచారాల వ్యవహారాలు ఉన్నటువంటి ఈ దేశంలో గతిని, దిశను మార్చిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని అన్నారు. దళిత అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ నిలువెత్తు రూపంగా నిలిచారని ఆయన కోనియాడారు. మీకు నేనున్నాను. మీ హక్కులు కాపాడడానికి, మీ యొక్క ఆత్మ గౌరవం నిలబెట్టాడానికి నేనున్నాను అంటూ అన్ని సందర్భాలలోను అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు భరోసా నిచ్చారని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమసమాజాన్ని నిర్మించిందని,అలాగే దేశ భవిష్యత్తుకు ఆ రాజ్యాంగమే దిక్సూచిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఆ రోజుల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న కుల సమస్యకు, అస్పృశ్యతా నిర్మూలనకు ఆయన చేసిన కృషిని నేటి సమాజం మరవలేనిదన్నారు. అంబేద్కర్ ఆశించిన విధంగానే అదికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో సీఎం వైఎస్ జగన్ ఆయన ఆశయాలను అమలు చేస్తున్నారని చెప్పారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆకాశమంత ఉన్నటువంటి ఆ సంస్కారవంతుని విగ్రహాన్ని భావితరాలకు అందించేలా నిర్మాణం చేశారని తెలిపారు. ఈ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా చరిత్ర వుటల్లో ముఖ్యమంత్రి జగన్ నిలిచిపోతారని చెప్పారు. ఏ.పి ప్రజలు కోరుకున్న విధంగానే సమతా న్యాయ శిల్పాన్ని ముఖ్యమంత్రి జగన్ 400 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశారని, ఈ విగ్రహాన్ని ఈ నెల 19న ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. అంబేద్కర్ ప్రజల మనిషి. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. దాదాపు ఈ కార్యక్రమానికి ఒక లక్ష ఏభై వేల మందికి తక్కవ కాకుండా హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు చెప్పారు.

**దళితులు,బహుజనులు జగన్ వెంటే : మంత్రి మేరుగు నాగార్జున**

గతంలో అంబేద్కర్ ని అవమానాలు చేసిన ప్రభుత్వాలను చూసామని, నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు అవమానాలు చేసిన ఘటనను చూసామని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముళ్ళ పొదల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని చెప్పి తరువాత అది కూడా ఏర్పాటు చేయలేక పోయారని చెప్పారు. ఏ.పిలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంబేద్కర్ భావ జాలాన్ని, సిద్ధాంతాలను అమలు చేస్తున్న వ్యక్తి సిఎం జగన్ అని చెప్పారు. ఆయన సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని విజయవాడ నడిబొడ్డున విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు.

**విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి : మంత్రి ఆదిమూలపు సురేష్**

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన స్వరాజ్ మైదానాన్ని గత పాలకులు ఇష్టారాజ్యంగా వాడుకున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అలాగే ఆ స్థలంలో ప్రైవేట్ వారికి ఇచ్చి మాల్ కట్టాలని చూశారని చెప్పారు. ఇదే స్థలంలో సీఎం జగన్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ఆలోచనలను జగన్ ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన పిలువునిచ్చారు.

**జగన్ కి రుణపడి ఉంటాం : ఎంపీ నందిగం సురేష్**

అంబేద్కర్ ని కేవలం ఓట్ల కోసమే వాడుకున్నారు తప్ప, ఆయన ఆశయాలు సిద్ధాంతాలను అమలు చేసిన దాఖలాలు లేవని ఎంపి నందిగం సురేష్ చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలు తక్కువ..చేతలు ఎక్కువ చేసి చూపిస్తున్నారని, విజయవాడ నడిబొట్టున విగ్రహం ఏర్పాటు చేసి వాస్తవ రూపంలోకి తీసుకొచ్చారని తెలిపారు.

**అభివృద్ధిని ప్రజలకు వివరించాలి : ఎస్సీ విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు అభిప్రాయపడ్డారు. దళితులు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు.

# టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవుతుంది

విజయవాడ ఎంపీ స్థానం నుంచి టీడీపీ తరవున బరిలో దిగేది కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) అని దాదావుగా ఖరారైంది. సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని సోదరుడైన చిన్ని విజయవాడ లోక్ సభ స్థానంలో చురుగ్గా తన పని తాను చేసుకుపోతున్నారు. తాజాగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ గనుక చేరికల గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవుతుందని అన్నారు. ఎవరో ఒకరిద్దరు తప్పితే దాదావు 80 శాతం మంది వైసీపీ నేతలు టీడీపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వైసీపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని పేర్కొన్నారు.

# అందుకే ఏపీసీసీ పదవికి రాజీనామా చేశా



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాన్య కార్యకర్తగా ఉన్న తనను కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ స్థాయివరకు తీసుకువచ్చిందని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌సీలో తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన తర్వాత యువజన కాంగ్రెస్, నలుగురు పీసీసీ అధ్యక్షులవద్ద ప్రధాన కార్యదర్శిగా పని చేశానని, ఆల్ ఇండియా కాంగ్రెస్ సెక్రటరీగా పనిచేశానని, ప్రధానంగా దివంగత రాజశేఖర్ రెడ్డికి అనుంగ శిష్యుడిగా పని చేసిన అవకాశం లభించిందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీగా పని చేశానని, 23 నవంబర్, 2022న ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టానని రుద్రరాజు తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో పార్టీ ప్రయోజనాలు ముఖ్యంగా భావించి పీసీసీ పదవికి రాజీనామా చేశానన్నారు. వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయితే ఏపీలో కాంగ్రెస్ లబ్ధి చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే విషయం కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడినప్పుడు చెప్పానన్నారు. ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని వైఎస్ఆర్ కోరికని, వైఎస్ తనయగా ఆ కోరికను తీర్చేందుకు, కాంగ్రెస్‌లో పనిచేసేందుకు షర్మిల వస్తున్నారని, అందరం కలిసి పనిచేస్తామని అన్నారు.

# నా కుమారుడికి ఏమవుతుందోనని భయంగా ఉంది



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కోడికత్తి కేసులో తన కుమారుడు సుమారు ఐదేళ్లుగా జైల్లో మగ్గిపోతున్నాడని నిందితుడు శ్రీనివాసరావు తల్లి సావిత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతడికి ఏమవుతుందోనని భయంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. విశాఖ జైలులో గురువారం నుంచి నిరాహారదీక్ష చేయనున్నట్లు శ్రీనివాసరావు తమకు చెప్పినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని సావిత్రి కోరారు. నిందితుడు దళితుడు కాబట్టే ఇప్పటివరకు న్యాయం జరగలేదని అతడి సోదరుడు సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యం చెప్పేందుకు సీఎం జగన్ కోర్టుకు రావడం లేదన్నారు. సీఎం మా జిల్లాకు వస్తే ఒక రోజు ముందే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారు. శ్రీను ఫోన్ చేసి జైలులో నిరాహారదీక్ష చేపడుతున్నట్లు చెప్పాడు. మా కుటుంబం కూడా విజయవాడలో దీక్ష చేపడుతుంది. గురువారం దుర్గమ్మ దర్శనం చేసుకుని దీక్షకు కూర్చుంటామని తెలిపారు.

**జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలి :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పనందుకు నిరసనగా గురువారం నుండి నిరాహర దీక్ష చేస్తున్నట్లు కోడి కత్తి శ్రీను సోదరుడు సుబ్బరాజు తెలిపారు. బుధవారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోడి కత్తి శ్రీను తల్లి మాట్లాడుతూ తన బిడ్డను ఐదు సంవత్సరాలై ఇంత వరకు విడుదల చేయలేదని బోరున విలపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్ని సార్లు విన్న వించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఐదు సంవత్సరాలుగా తమ తమ్ముడు జైల్లోనే ఉంటున్నాడని కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పె తీరిక ముఖ్యమంత్రికి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతిభావంతులకు అండగా ఉంటాం

● ఏపీ యువత క్రీడల్లో రాణించేలా చర్యలు ● జగనన్న నేతృత్వంలో తొలిసారిగా ఆడుదాం ఆంధ్ర ● త్రోబాల్ క్రీడాకారిణి చల్లా కల్పనను ఆదుకుంటాం ● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ● కల్పనకు ఆర్థిక సాయం అందజేత



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గుంటూరు జేకేసీ కళాశాల విద్యార్థిని, పేదింట క్రీడా కుసుమం చల్లా కల్పనను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జాతీయస్థాయిలో సత్తా చాటి సౌత్వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరవున ఎంపికైన చల్లా కల్పనకు బుధవారం మంత్రి విడదల రజిని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయస్థాయి టోర్నమెంట్లలో కల్పన రాష్ట్రం తరవున త్రోబాల్ పోటీల్లో సత్తా చాటిందని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించిన కల్పన జాతీయజట్టుకు ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటే అవకాశాన్ని పొందిందని తెలిపారు. వచ్చే నెలలో దుబాయ్ లో జరిగే సౌత్వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు కల్పన ఎంపికవడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. అంతర్జాతీయ వేదికకు వెళ్లి ఆడాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, అందుకే తమవంతుగా ఆర్థిక సాయం అందించామని వెల్లడించారు. పేద కుటుంబం అయినా సరే విద్యార్థి కల్పన ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తున్నారని, ఇది అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులందరికీ అండగా ఉంటోందని చెప్పారు. ఎంతో మంది మన రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని, ఇది ఎంసందరికో గర్వకారణమని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను వెలికితీసేందుకే, తమ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర లాంటి అతి పెద్ద కార్యక్రమాన్ని రాష్ట్ర చరిత్రలో తొలిసారి నిర్వహించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొస్తామని చెప్పారు.



## తెలంగాణలో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ పెట్టుబడులు రూ . 9,000 కోట్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: జేఎస్ డబ్ల్యూ ఎనర్జీ అనుబంధ సంస్థ జె ఎస్ డబ్ల్యూ నియో ఎనర్జీ, తెలంగాణ లో రూ. 9,000 కోట్ల పెట్టుబడితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం జేఎస్డబ్ల్యూ నియో ఎనర్జీ మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. దావోస్ లో జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో సమావేశమై ఈ ప్రాజెక్టుపై చర్చలు జరిపారు. ఈ కొత్త ప్రాజెక్ట్ 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జె ఎస్ డబ్ల్యూ ఎనర్జీ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉన్నది. ఈ సంస్థ థర్మల్, హైడ్రో మరియు సౌర వనరుల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ విద్యుత్ సంస్థగా, ఇది 4,559 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. జేఎస్డబ్ల్యూ నియో ఎనర్జీ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తుంది. తెలంగాణలో ఏర్పాటు చేసే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ కు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తుందని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీలో భాగంగా జెఎస్డబ్ల్యూ ఎనర్జీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని, భవిష్యత్ ప్రాజెక్టులపై సహకరించడానికి ప్రభుత్వం ఆసక్తిగా ఉందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రభుత్వం అందించిన సహకారానికి సజ్జన్ జిందాల్ ముఖ్యమంత్రికి కృాఎతజ్ఞతలు తెలిపారు. దేశంలో తమ సంస్థ వేగంగా విస్తరిస్తున్నదని, తెలంగాణలోనూ తమ గ్రూప్ ను విస్తరించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పెట్టుబడుల వెల్లువ



● తెలంగాణలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు ● ఉపాధి రంగానికి ఊతం
● అదానీ భారీ పెట్టుబడులు ● సక్సెస్ బాటలో రేవంత్ రెడ్డి బృందం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఆయన బృాఎందం దావోస్లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు పర్యటనలో బిజీబిజీగా కొనసాగుతోంది. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు వస్తున్నాయి. దిగ్గజ గ్రూప్ అదానీ సంస్థ తెలంగాణలో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది.దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ కీలక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఆ సంస్థ రాష్ట్రంలో రూ. 12,400 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది.

అదానీ పోర్ట్ఫోలియో కంపెనీలతో 4 అవగాహన ఒప్పందాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్రీన్ ఎనర్జీ విభాగంలో రూ. 5000 కోట్లు, డేటా సెంటర్ విభాగంలో రూ. 5000 కోట్లు, ఏరోస్పేస్ అండ్ రక్షణ విభాగంలో రూ. 1000 కోట్లు, అంబుజా సిమెంట్ గ్రిడ్డింగ్ యూనిట్లో రూ. 1400 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఎమ్ఓయూలు కుదిరాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్ చందనవెల్లిలో రూ. 5000 కోట్లతో 100 మెగా వాట్ల డేటా సెంటర్ను నెలకొల్పనుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మరో రూ. 5 వేల కోట్ల 1350 మెగావాట్ల సామర్థ్యంతో నాచారం, కోయబస్తీ గూడంలో రెండు పంప్ స్టోరేజీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. అంబుజా సిమెంట్స్ రూ. 1400 కోట్లతో దాదాపు 70 ఎకరాల్లో ఏటా 60 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల సిమెంటు పరిశ్రమను నెలకొల్పేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఐదారేళ్లలో ప్లాంటు పూర్తయ్యాక సుమారు 4 వేల మందికి ఉపాధి లభిస్తుందని అదానీ గ్రూప్ వెల్లడించింది. అదానీ ఎయిరోస్పేస్ పార్కులో కౌంటర్ డ్రోన్, క్షిపణుల పరిశోధన, అభివృాఎద్ధి, డిజైన్, ఉత్పత్తిపై రానున్న పదేళ్లలో రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పరిశ్రమలకు అవసరమైన వసతులు, ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామని గౌతమ్ అదానీకి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు బాగున్నాయన్నారు గౌతమ్ అదానీ.

ఇది ఇలావుండగా, ప్రముఖ ఫార్మా కంపెనీ ఆరాజెన్ రూ. 2000 కోట్లతో మల్లాపూర్లోని పరిశ్రమ విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేవంత్ రెడ్డితో ఆరాజెన్ కంపెనీ సీఈవో మణి కంటిపూడి సమావేశమయ్యారు. ఐదేళ్లలో రూ. 2,000 కోట్లతో మల్లాపూర్లో ఔషధ పరిశ్రమ విస్తరిస్తామని దీంతో సుమారు 1500 మందికి ఉపాధి లభిస్తుందని ఆరాజెన్ సీఈవో వెల్లడించారు. మరోవైపు, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్, జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, గ్లోబల్ హెల్త్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ విలియం వార్, ఎల్డీసీ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృాఎందం సమావేశమైంది.

# ఎంబిబిఎస్ విద్యార్థినికి మంత్రి అండ

● మంచి మనసు చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
● ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం
● మంత్రి దేవుడితో సమానం అంటూ పేర్కొన్న ఎంబిబిఎస్ విద్యార్థిని కర్నాటి శ్రీవిద్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వెల్లంకి గ్రామం రామన్నపేట మండలం నల్గొండకి చెందిన నిరుపేద విద్యార్థి కర్నాటి శ్రీవిద్య ఎంబీబీఎస్ చదువుకి ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృాఎష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తక్షణమే 50 వేలరూపాయల ఆర్థిక సహాయం చేసారు. అంతేకాకుండా ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా బాలిక చదువు పూర్తి అయ్యే వరకు అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా కర్నాటి శ్రీవిద్య మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తమ కుటుంబానికి దేవుడితో సమానం అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తన చదువు ఆగిపోతుందేమో అని భయపడుతున్న సమయంలో కోమటిరెడ్డి సర్ మంచి మనసుతో తన చదువుకు సహాయం చేసారన్నారు . వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆమె తెలిపింది.

# కాంగ్రెస్ సర్కారుకు గవర్నర్ షాక్



● గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ లేనట్లే ! ● ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించను
● కేసు పరిష్కారం అయిన తర్వాతే నిర్ణయం ● తేల్చి చెప్పిన గవర్నర్ తమిళసై

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ తమిళిశై సౌందరరాజన్ షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్కు గట్టి షాక్ తగిలినట్లయింది. దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలో బీఆర్ఎస్ మంత్రిమండలి తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్పై పది రోజుల కిందట విచారణ జరిగింది. హైకోర్టులో శ్రవణ్, సత్యనారాయణ తరువు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, ఆర్టికల్ 171 ప్రకారం క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని హైకోర్టు దృాఎష్టికి తెచ్చారు. అయితే ఆర్టికల్ 361 ప్రకారం పిటిషనర్ల పిటిషన్కు అర్హత లేదని గవర్నర్ తరువు కౌన్సిల్ కోర్టుకు తెలిపారు. ఇరువాదనలు విన్న న్యాయమూర్తి పిటిషన్ అర్హతపై వాదనలు వింటామంటూ తదుపరి విచారణ జనవరి 24కు హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణ 24వ తేదీన జరగనుంది. తెలంగాణ మంత్రి మండలి కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ పేర్లను సిఫార్సు చేసింది. అయితే వారిని నామినేట్ చేసేందుకు గవర్నర్ అంగీకరించకుండా వాటిని తిరస్కరించారు.. వీరిద్దరి పేర్లను తిరస్కరించడానికి గల కారణాలను కూడా ఆమె చెప్పారు. దాసోజు, కుర్రాలు రాజకీయాల్లో యాక్టివ్గా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే వారు ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లుగా వెల్లడి కాలేదన్నారు. నామినేటెడ్ పోస్ట్ లకు నిర్ధారించిన అయిదు రంగాలలోనూ ఈ ఇద్దరు అభ్యర్థులులేరని గవర్నర్ పేర్కొన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు. అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో ... ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడల్లా ఉండదని తేలిపోయింది.

## మహేష్ కుమార్ గౌడ్ బల్మూరి వెంకట్ను
# ఎమ్మెల్సీలుగా ఖరారు చేసిన అధిష్టానం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉత్కంఠకు తెరపడింది. ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారయ్యారు. చివరి నిమిషంలో పలు మార్పులు చేర్పులు చేశారు. రెండు స్థానాలకు గాను మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు చర్చలో ఉన్న పేర్లలో మార్పులు జరిగాయి. జాబితా నుంచి అద్దంకి దయాకర్ ను పక్కన పెట్టారు. అద్దంకి దయాకర్ ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుంచి పోటీ చేయించే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉంది.

# తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్



● వెబ్ వెర్క్స్ రూ. 5,200 కోట్ల పెట్టుబడులు ● కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వెర్క్స్ రూ. 5200 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్. దావోస్లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐరన్ మౌంటేన్ సీఈవో విలియం మీనీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ. 5200 పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. హైదరాబాద్లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్-హెవీ డేటా సెంటర్లో ఇప్పటికే ఈ కంపెనీ రూ. 1,200 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీనికి అదనంగా 4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే కొన్ని సంవత్సరాలలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు ఈ ఒప్పందం చేసుకుంది.

తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటీ రంగం అత్యున్నతంగా అభివృాఎద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. పెట్టుబడిదారులు అందుకు అవసరమైన విద్యుత్తును కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని అన్నారు. ఇదంతా తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు, తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసీపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటి చెవుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటైన్ ఆనందం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రానికి స్పష్టమైన ప్రాధాన్యతలున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మా డేటా సెంటర్లలో 100% పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నాము. దీనిని భారతదేశంలో విస్తరించాలని చూస్తున్నాం. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు మరియు పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించటం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చింది అని విలియం మీనీ అన్నారు.

# భారీ పెట్టుబడులకు గోద్రెజ్ ఆసక్తి

● తెలంగాణలో రూ.1000 కోట్లతో కెమికల్ ప్లాంట్
● రూ.270 కోట్లతో ఖమ్మంలో పామాయిల్ సీడ్ గార్డెన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దావోస్లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రెజ్తో కీలకమైన సమావేశం జరిగింది. తెలంగాణలో అపారమైన అవకాశాలున్నాయని, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ కంపెనీ ఆసక్తిని ప్రదర్శించింది. వ్యూహాత్మకమైన పెట్టుబడులతో తెలంగాణ అడుగు పెట్టాలని చూస్తున్నామని నాదిర్ గోద్రెజ్ ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. రాష్ట్రంలో పామ్ ఆయిల్ మిషన్ను నడపడంలో గోద్రెజ్ ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నది. ఖమ్మం జిల్లాలో మొదటి దశలో రూ. 270 కోట్ల పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తోంది. మలేషియాకు చెందిన అతి పెద్ద పామాయిల్ కంపెనీ సిమ్ డార్బీ తో గోద్రెజ్ జాయింట్ వెంచర్ కుదుర్చుకుంది. ఈ రెండు కంపెనీల జాయింట్ వెంచర్ గా దేశంలోనే మొట్టమొదటి ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ వాణిజ్య యూనిట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తోంది. నాణ్యమైన పామాయిల్ విత్తనాలను నూటికి నూరు శాతం ప్రస్తుతం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించి దేశీయ విత్తనాల ఉత్పత్తి, , ఏడాదికి 70 లక్షల మొక్కలను పెంచాలనేది ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ఎంచుకుంది. దీంతో దాదాపు పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు అవుతుంది. ఈ సందర్భంగా తెలంగాణలో 1000 కోట్ల కెమికల్ ప్లాంట్ను ఏర్పాటు చేసేందుకు గోద్రెజ్ అంగీకరించింది. దీంతో పాటు స్కిల్ డెవలప్ మెంట్, రియల్ ఎస్టేట్, క్రీమ్లైన్ డెయిరీ తదితర రంగాలలో పెట్టుబడుల్లో పెట్టేందుకు అనువైన అంశాలపై చర్చించారు. తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన గోద్రెజ్ ప్రతినిధులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ మొదటి గమ్యస్థానంగా మారిందని, దీంతో రాష్ట్ర వ్యాపార, పారిశ్రామిక వృాఎద్ధి పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశానికి పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

# రైతుబంధుపై ముఖ్యమంత్రి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు శుభవార్త చెప్పారు. రైతుబంధు కోసం లక్షలాది మంది రైతులు వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తుమ్మల ఊరట కలిగించే విషయాన్ని చెప్పారు. తుమ్మల ఈ రోజు నిజామాబాద్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతుబంధు నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. రేపటి నుంచి దశలవారీగా రైతులకు నిధులు అందిస్తామని, ఈ నెలాఖరులోగా అందరికీ ఇస్తామని స్పష్టం చేశారు.

అలాగే రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని... అయినప్పటికీ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం కృాఎషి చేస్తోందన్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరు అన్నారు. నేటికీ ఎన్టీఆర్ తనకు ఆదర్శప్రాయుడన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకు వచ్చారని కితాబునిచ్చారు.

## లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ టీమ్కు
# ఎందుకు ఓటు వేయాలంటే...?: కేటీఆర్ ట్వీట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రానున్న లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ నేతృాఎత్వంలోని బీఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా తెలిపారు. 17వ, 18వ లోక్ సభలలో ఏ పార్టీ ఎన్ని ప్రశ్నలు సంధించిందో ఈ ట్వీట్లో వెల్లడించారు. పార్లమెంట్లో తెలంగాణ ప్రజల గళాన్ని గట్టిగా, స్పష్టంగా వినిపించేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం పార్లమెంట్లో బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రాన్ని పలుమార్లు ప్రశ్నించినట్లు తెలిపారు. 16, 17వ లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రాన్ని 4,754 సార్లు ప్రశ్నించగా, కాంగ్రెస్ 1271 సార్లు, బీజేపీ 190 సార్లు మాత్రమే ప్రశ్నించినట్లు గణాంకాలు చెబుతున్నట్లు ట్వీట్ చేశారు. 2014లో రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్ఎస్ మాత్రమేనని... 2024లో కూడా తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక మన పార్టీ మాత్రమే అన్నారు. నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం తెలంగాణ దళం.. మనమే.. అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇంకా వంద రోజులు కాలేదని ఆగుతున్నాం
# లేదంటే చీల్చి చెండాడేవాళ్లం



● గ్యారంటీల చావు వార్త చెప్పే రోజులు ఎంతో దూరంలో లేదు
● ఆటో కార్మికులకు నెలకు 15 వేల జీవన భృతి ఇవ్వాలి ● హామీల గురించి అడిగితే కాకమ్మ కథలు చెబుతున్నారు ● నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ లోక్ సభ సన్నాహక సమావేశంలో హరీశ్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు గ్యారంటీల చావు వార్త చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు వ్యాఖ్యానించారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ లోక్సభ సన్నాహక సమావేశంలో నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. హామీల అమలుపై ఇంకా వంద రోజులు కాలేదని ఆగుతున్నామని లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వాళ్లమని హరీశ్రావు పేర్కొన్నారు. అధికారంలోనే కాదు, ప్రతిపక్షహోదాలో కూడా మన మట్టి మనుషుల ఆకాంక్షల కోసం ఊపిరి ఉన్నంత వరకు పోరాడదామని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీశ్రావు బీఆర్ఎస్ శ్రేణులకు పిలువునిచ్చారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ లోక్సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఏడాదికి మూడున్నర లక్షల కోట్ల రూపాయలు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2 లక్షల 90 వేల కోట్లేనని, అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అంతకు మించిన హామీలిచ్చారని హరీశ్రావు మండిపడ్డారు. ఎన్నికలప్పుడు ఇష్టమొచ్చిన విధంగా హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఇవుడు వాటి గురించి అడిగితే కాకమ్మ కథలు చెబుతున్నారని ఆక్షేపించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే తెలంగాణ సమస్యలకి పరిష్కారమన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వలేమని కేంద్రం చేతులెత్తేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేది పోయి కాంగ్రెస్ నాయకులు, ఢిల్లీలో ప్రతి రోజూ బీజేపీ నాయకుల మెడలకు దండలు వేస్తున్నారని హరీశ్రావు మండిపడ్డారు. బండి సంజయ్ కాంగ్రెస్, బీజేపీ మైత్రిని బహిరంగంగా ఒప్పుకున్నారని, కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొంటారని ఈ బ్రహ్మజ్ఞాని సెలవిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చిన చరిత్ర, పలు ప్రాంతీయ పార్టీలను చీల్చిన చరిత్ర బీజేపీదేనని బండి సంజయ్ చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన బీజేపీ బ్రోకర్లు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారని హరీశ్రావు గుర్తు చేశారు. బండి సంజయ్ వార్తల్లో ఉండేందుకు లొట్టపిట్టలా తాపత్రయ పడతారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం ప్రకటించి బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారన్న హరీశ్రావు, నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో తెలంగాణ ఆర్థిక ప్రగతిని గొప్పగా పొగిడిందని అన్నారు. నీతి ఆయోగ్ నివేదికతోనైనా కాంగ్రెస్ నేతలు నిజాలు మాట్లాడటం అలవాటు చేసుకోవాలని సూచించారు. దావోస్కు వెళ్లిన సీఎం బృాఎందం రాష్ట్రం అప్పుల్లో ఉంది, పెట్టుబడులకు రావొద్దని చెప్పదలుచుకుందా అని హరీశ్రావు ప్రశ్నించారు. దావోస్ వెళ్లడం అంటే ఖర్చు దండగ అని ప్రతిపక్షంలో ఉండగా అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ హత్యారాజకీయాలు మొదలుపెడుతోందని, ఇది మంచిది కాదని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఇంకా వంద రోజులు కాలేదు కదా అని ఆగుతున్నామన్న హరీశ్రావు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వాళ్లమని అన్నారు.

**AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE**
Do join us to learn more about Mutual Funds.
**Date and Venue:**
Saturday, 20th January 2024; 10:45 am onwards.
at Bharatiya Vidya Bhavan's Auditorium, Kulapati Munshi Sadan, 5-9-1105, Basheerbagh - King Koti Road, Hyderabad - 500 029, Telangana.
For registration, please contact: K Venumadhav, Mobile: 99592 26878.
Registration is compulsory.
The registration time will be from 9:30 am to 6:30 pm.
No walk-ins will be allowed.
Azadi Ka Amrit Mahotsav
HDFC MUTUAL FUND BHAROSA APNO KA
An Investor Education and Awareness Initiative
Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.
**Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.**

## సర్వమతాల సారం ప్రపంచ శాంతి మంత్రమే !

సిక్కుల 10వ చివరి గురువైన గురు గోవింద్ సింగ్ జయంతి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. గురు గోవింద్ సింగ్ ఒక పోరాటయోధుడు, రచయిత, కవి, తత్వ వేత్తగా బహుముఖీన ప్రతిభను స్వంతం చేసుకున్నారు. హిందూ క్యాలెండర్ ప్రకారం పౌశ మాస శుక్ల పక్ష సప్తమి 1723 విక్రమ్ సమ్రాట్ పుణ్య తిథిలో పాట్నా నగరంలో (జూలియన్ క్యాలెండర్ ప్రకారం 22 డిసెంబర్ 1666న; గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం 01 జనవరి 1667) గురు గోవింద్ సింగ్ జన్మించారు. గురు గోవింద్ సింగ్ తండ్రి గురు తేఘ్ బహదూర్ ఇస్లామ్‌ను అంగీకరించని కారణంగా ఔరంగజేబ్ ఆదేశాలతో తల నరికి మరణ దండన విధించడంతో జరిగింది.

గురు గోవింద్ సింగ్ మొగుల్ పాలకుల, ఆక్రమణదారులకు వ్యతిరేకంగా పోరాడుతూ సిక్కులతో పాటు ఇతర మతాల ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో పేరు గాంచారు. అందరికీ సమ న్యాయం, శాంతి, సమానత్వాలను బోధించిన దయామయుడు గురు గోవింద్ సింగ్. కఠినమైన సాధు జీవితాన్ని గడుపుతూ తన రచనలతో మిలియన్ల సిక్కులను సన్మార్గంలో నడిపించే ప్రయత్నం చేశాడు. కుల వ్యవస్థ, మేధ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

కంఘ(దువ్వెన), కేష్(జుట్టు), కచ్చెర(లోదుస్తులు), కారా (బ్రాస్లెట్), కిర్పాన్(కత్తి) అనే ఐదు కెలను అనుసరించారు. తన మరణానికి ముందు (1708) సిక్కులను గురు గ్రాంథాన్ని ప్రాథమిక గ్రంథంగా పరిగణించాలని స్ఫూర్తివంతంగా బోధలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా సిక్కు సమాజం గురు బోవింద్ సింగ్ జయంతిని గురుద్వారాల్లో ఒక పర్వదినంగా జరుపుకుంటారు. ఈ రోజున గురు గోవింద్ కవిత్వాన్ని చదవడం, వినడంతో పాటు తను ఎంచు కున్న జీవన విలువలను పాటించడానికి కృాఎషి చేస్తూ, ర్యాలీలు నిర్వహిస్తూ, భక్తి పాటలు పాడుతూ, స్వీట్లను పంచుతూ, శర్బత్ పానీయాలను వితరణ చేస్తూ అనేక పుణ్య అభ్యాసాలను ఈ జయంతి వేడుకల్లో నిర్వహిస్తారు. విలువలతో కూడిన జీవితం, ధర్మబద్ధమైన ఆదాయం పొందడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, పుకార్లను తోసివుచ్చడం, మాట మీద నిలబడడం, సంపాదనలో 10వ వంతు దానం చేయడం, మానవీయతను ప్రదర్శించడం, సమానత్వాన్ని నమ్మడం, దేవుడిపై నమ్మకాన్ని ఉంచుకోవడం, సర్వమతాలను గౌరవించడం, చెడు మాటలకు స్వస్తి పలకడం లాంటి లక్షణాలను అలవర్చుకొని జీవితాన్ని కొనసాగించాలని బోధించారు.

# గెలిపే లక్ష్యంగా జనంలోకి వస్తున్న జగన్

- 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం
- ఎన్నికల వరకు ప్రజల మధ్యే ఉండాలని నిర్ణయం
- ప్రత్యర్థుల పొత్తులు కలిసి వస్తాయని నమ్మకం
- గెలిచే అవకాశం లేని వారికి టిక్కెట్లు నిరాకరిస్తున్న జగన్
- అభ్యర్థుల మార్పు, స్థాన చలనం, కొత్తవారికి సీట్లు కలసి వస్తాయన్న నమ్మకం
- వివిధ ప్రాంతాల వైసీపీ క్యాడర్‌తో సీఎం జగన్ సమావేశాలు
- అభివృద్ధి లేకపోవడం, సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కావటం ఇబ్బందే

బి. వెంకటరమణ
9440740015



అసెంబ్లీ ఎన్నికల వేళ ఏపీలో అధికార వైఎస్సార్సీపీలో ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పు, స్థానచలనం చర్చనీయాంశంగా మారింది. నాలుగున్నరేళ్లుగా ఎమ్మెల్యేలను చూసి చూడనట్టు వదిలేసి ఎన్నికల ముందు వారికి మొండి చేయి చూపడం చర్చనీయాంశంగా మారింది. ఏపీలో అధికార వైఎస్సార్సీపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు సాధారణ ప్రజానీకంలో సైతం ఆసక్తి కలిగిస్తున్నాయి. పలు నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పు, స్థాన చలనం, కొత్తవారికి సీట్లు అంటూ పూటకో ప్రచారం జరగడం అందరినీ ఆకర్షిస్తోంది.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 151మంది ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి గెలిచారు. నాలుగున్నరేళ్ల తర్వాత వారిలో మూడో వంతు మందికి ఖచ్చితంగా స్థాన చలనం, సీటు దక్కకపోవడం వంటి కష్టాలు ఎదురయ్యాయి. దీనికి ఎమ్మెల్యేల స్వీయ తప్పిదాలే కారణంగా కనిపిస్తోంది.

అసంతృాఎప్తి ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధుల్లో చాలా మంది అధికారంలో ఉన్న నాలుగేళ్లలో ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు ఎవరికి వారు సొంతంగా అనుచరుల్ని ఏర్పాటు చేసుకుని అందినకాడికి సంపాదించుకునే పనిలో నిమగ్నమై నియోజక వర్గాలను పట్టించుకోవడం మానేశారు. ప్రధానం పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున అసంతృాఎప్తి మూటగట్టుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు అసంతృాఎప్తి ఎదుర్కొంటున్న నియోజక వర్గాల్లో సమస్యలు ఒకే తరహాలో ఉంటున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో అభివృాఎద్ధి లేకపోవడం, సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కావడం, రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస సౌకర్యాల విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ తీసుకోకపోవడం వారికి శాపాలుగా మారాయి.

పట్టణ ప్రాంతాల్లో అయితే ఎమ్మెల్యేలు నియోజక వర్గాలను తమ సామంత రాజ్యాలుగా భావించారు. టౌన్ప్లానింగ్, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ అనుమతులతో సంబంధం లేకుండా సొంత ఇల్లు కట్టుకోవాలంటే ఎమ్మెల్యే అనుచరులకు కప్పం కట్టుకోవాల్సిన పరిస్థితులు కల్పించారు. ప్రైవేట్ సైన్యాలను ఏర్పాటు చేసుకుని అందినంత వసూలు చేశారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో మధ్య తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే భయపడే పరిస్థితులు కల్పించారు. ఇంటి ముందు నిర్మాణ సామాగ్రి కనిపిస్తే బలవంతపు వసూళ్లు సాధారణం అయిపోయాయి.

ఎమ్మెల్యేలకు కీలక అనుచరులుగా ఉన్న కార్పొరేటర్లు వారి చెప్పు చేతల్లో ఉండే చోటా నాయకులతో ఈ వసూళ్ల దందా నడిపించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఎమ్మెల్యేలను పూర్తి స్థాయిలో అదుపాజ్ఞల్లో ఉంచారు. వాలంటీర్లతో కూడిన సచివాలయ వ్యవస్థ, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండా పోతోందని చాలా మంది గగ్గోలు పెట్టారు. వాలంటీర్లను తమకు అనుసంధానించాలని ఒత్తిడి చేయడంతో చాలా చోట్ల ఎమ్మెల్యేల పతనం ప్రారంభమైంది.

కోవిడ్ తర్వాత చాలా నియోజక వర్గాల్లో ప్రైవేట్ దందాలకు ప్రజాప్రతినిధులు తెరతీశారు. ఇక నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ కోసం పనిచేసిన వారిని కాకుండా తమ అక్రమాలకు అండగా నిలిచే వారికి పెద్ద పీట వేశారు. చివరకు దేవాలయాల పాలకమండళ్లలో సైతం రౌడీషీటర్లు, క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారు, కాల్ మనీ వ్యాపారులకు కొంతమంది అవకాశం కల్పించారు. ఇలాంటి తప్పిదాలన్నీ ఎమ్మెల్యేలకు చుట్టుకున్నారు. ఎన్ని సర్వేలు చేసినా వారికి గెలిచే అవకాశాలు లేవని తేలడంతో కొత్త ముఖాలతో ఎన్నికలకు వెళ్లేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది2019 ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు స్థానికంగా బలం లేకపోయినా, వైసీపీ హవాలో గెలిచిన వారే కావడంతో ఈ సారి కూడా అలాంటి అదృాఎష్టమే వరిస్తుందని వైసీపీ భావిస్తోంది. ఇది ఎంతమేరకు ఫలిస్తుందో చూడాలి. దీంతో పాటు సామాజిక సమీకరణలు, ఓటు బ్యాంకుల ఆధారంగా నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తోంది. ఇదే విజయాన్ని చేకూరుస్తుందని వైసీపీ విశ్వాసంతో ఉంది.

ఈ క్రమంలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రజల్లో వైసీపీ వాదం బలంగా వ్యాప్తి చేయాలని జగన్ ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగా 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు చేస్తూ ఇన్చార్జులను నియమిస్తున్నారు. ఆఖరి నిమిషంలో ఒకట్రెండు తప్ప పెద్దగా మార్పులు ఉండబోవని వైసీపీ లీడర్లు చెబుతున్నారు. ఎన్నికల నాటికి ఎలాంటి అసంతృాప్తి లేకుండా సాఫీగా ఎన్నికలకు వెళ్లేందుకు ముందే అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు.

వైఎస్ఆర్సీపీలో 59 మంది ఇన్చార్జులను నియమిస్తూ మూడు జాబితాలను విడుదల చేశారు. ఇప్పుడు నాల్గో జాబితాపై కసరత్తు చేస్తోంది. జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే నాటికి దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్చార్జుల నియామకాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వారంతా ప్రజల్లో ఉండాలని వైసీపీ నినాదమే జనంలో ఉండేలా చూస్తున్నారు. పొత్తులతో ప్రతిపక్షాలు ఇంకా చర్చల దశలో ఉన్నారు. ఇంకా అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేయలేదు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఖరారు చేసుకొని అభ్యర్థులను ప్రకటించే నాటికి అసంతృాఎప్త రాగాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని వైసీపీ అనుకుంటోంది. ఆ వివాదాలను చల్లార్చే పనిలో ప్రతిపక్షాలు బిజీ అవుతాయని అది తమకు బాగా కలిసి వస్తుందని అంటున్నారు. దాన్ని ప్రజలకు చూపించి న్యూట్రల్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. ఓవైపు షర్మిల కూడా దూసుకొస్తున్నారు. మరోవైపు టీడీపీ, జనసేన కూటమి ఇలా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగ ముందే అభ్యర్థులు ఖరారు చేయడంతోపాటు, ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ ప్లాన్. ప్రతి ఇంటికి సంక్షేమం అందించామని దాన్నే జోరుగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఇంటింటికీ నేతలు వెళ్లి గతానికి ఇప్పటికి తేడాను వివరించాలని చెబుతున్నారు. వైనాట్ 175 నినాదాన్ని బలంగా వినించాలని చూస్తున్నారు. పార్టీ నేతలంతా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగే టైంలోనే అధ్యక్షుడు జగన్ కూడా జిల్లాలు చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు.

ఇందు కోసం జనవరి 25న భీమిలిలో ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. అధికారిక కార్యక్రమాలు తగ్గించుకొని పూర్తిగా పార్టీపైనే ఫోకస్ పెట్టబోతున్నారు. ఓవైపు బహిరంగ సభల్లో పాల్గొంటూనే పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల నేతలతో ముచ్చటించనున్నారు. సర్పంచ్లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు.

నోటిఫికేషన్ వెలువడే నాటికి రోజుకు రెండు సభల్లో పాల్గొనేలా వ్యూహాన్ని రచిస్తున్నారు జగన్. ప్రతిపక్షాలు తీసుకొచ్చే మేనిఫెస్టుకు దీటుగా తాము అమలు పరిచిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. అదే టైంలో మరో ఆకర్షణీయమైన ఎన్నికల హామీ పత్రం కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నాటికి వంద సభల్లో పాల్గొని తమ విధానాలు, అమలు చేసిన పథకాలు, అమలు చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రత్యర్థులపై పైచెయి సాధించేలా వ్యూహాన్ని రచిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వైసీపీ క్యాడర్ తో సీఎం జగన్ సమావేశాలు నిర్వహించనున్నారు. దీనిపై వైసీపీ నాయకత్వం నుంచి పార్టీ శ్రేణులకు సమాచారం అందింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో మీటింగ్ లు నిర్వహించి, క్యాడర్ కు దిశానిర్దేశం చేయబోతున్నారని వైసీపీ వెల్లడించింది. 4 నుంచి 6 జిల్లాలను కలిపి ఒక సమావేశం నిర్వహిస్తారని తెలిపింది. పార్టీ సభ్యులందరినీ ఏకం చేసి, వారిలో చైతన్యం నింపుతూ రాబోయే ఎన్నికల్లో 175కి 175 సీట్లలో గెలిచేలా వారిని సంసిద్ధం చేయడమే ఈ సమావేశాల ప్రధాన లక్ష్యం అని వైసీపీ వివరించింది. ఈ ప్రాంతాల వారీ క్యాడర్ సమావేశాల్లో మొదటి సమావేశం జనవరి 25న భీమిలిలో జరగనుందని వెల్లడించింది. మిగిలిన నాలుగు ప్రాంతాల్లో జరిగే సమావేశాల తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వైసీపీ పేర్కొంది.

# పార్లమెంటు ఎన్నికల్లో యువ ఓటర్లే కీలకం

- తెలంగాణలో యువత ఓట్లు కీలకం
- తెలంగాణ ప్రభుత్వాన్ని మార్చిన యువ ఓటర్లు
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల పై పార్టీల దృష్టి
- నోటిఫికేషన్లు ప్రకటనల పేరుతో కాంగ్రెస్
- రామ నినాదాలు ఎంచుకున్న బిజెపి
- యువతను ప్రచారానికి వాడుకుంటున్న బిజెపి
- ఎటు తెలుసుకోలేని స్థితిలో బారాస

విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181



గత ఏడాది నవంబర్ 30వ తేదీన జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో యువత చాలా కీలకంగా వ్యవహరించడంతో భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయింది. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రధానంగా యువతకు ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నోటిఫికేషన్లు వేయకపోవడం ఒకవేళ వేస్తే కోర్టుకు వెళ్లి ఏదో రకంగా రద్దు కావడం మరోవైపు వేసిన నోటిఫికేషన్ల ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో ప్రధానంగా యువత నిరాశ నిస్పృాఎహల మధ్య అధికార ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం అయ్యాయి. అదేవిధంగా కొల్లాపూర్ నియోజక వర్గం నుండి నిరుద్యోగి బర్రెలక్క అనే యువతి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తెలంగాణ ఎన్నికలు కాస్త దేశ విదేశాల్లో సైతం నిరుద్యోగుల్లో చర్చ జరిగింది.

తెలంగాణలోని 3.14 కోట్ల మంది ఓటర్లలో దాదాపు ఏడు లక్షల మంది 18–19 ఏళ్ల మధ్య వయస్కులే. అలాగే, 75 లక్షల మంది ఓటర్లు 19–35 ఏళ్ల మధ్య వయస్సు గలవారు. వీరు గత పది సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకపోవడం 2014- 2023 వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా కేవలం 35 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినట్లు ప్రతిపక్షాలు ప్రకటిస్తున్నాయి. అయితే భారత రాష్ట్ర సమితి 95 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రకటిస్తుంది. కానీ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ ఫోర్త్ నుండి గ్రూప్ అనుకో వరకు జరిగిన పరీక్షలలో జరిగిన అక్రమాలు, పరీక్షల నిర్వహణ రద్దు కావడం గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులు ఉద్యోగం కోసం కష్టపడి రోడ్డుపై ఐదు రూపాయల భోజనం తినుకుంటూ రాత్రింబవళ్లు చదివి పరీక్ష రాస్తే చివరికి పరీక్ష రద్దు కావడం,ప్యాగ యువతీ ప్రవళిక ఉన్న సంఘటన ఎందుకు ప్రధాన ఉదాహరణ. గత ఏడాది నవంబర్ చివరలో ఎన్నికలలో యువత ఎక్కువ శాతం ఓటు హక్కును వినియోగించుకొని భవిష్యత్ ప్రభుత్వాన్ని నిర్దేశించాయి నిర్దేశం చేశాయి. ఏ పార్టీ అయినా యువత ఆలోచన విధానం కి అనుగుణంగా ఎన్నికల ప్రణాళికను రూపొందించడానికి ముందుకు వస్తున్నాయి. కాబట్టి ఎన్నికలలో యువత ఓటింగ్ విధానం కీలకంగా వ్యవహరించారు

. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత

2014 జూన్ రెండో తారీఖున ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎన్నికలు మూడవ శాసనసభ ఎన్నికలుగా చెప్పవచ్చు. గడిచిన రెండు శాసనసభ ఎన్నికలు ఒకటి 2014, రెండవది 2018 సంవత్సరంలో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు అధికారాన్ని చలాయించింది. మూడవసారి నవంబర్ 30, 2023 రోజున జరిగే ఎన్నికలకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి, ఎంఐఎం, సిపిఐ సిపిఎం, బీఎస్పీ, ఇతర్రతా రాజకీయ పార్టీలతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.119 స్థానాలకు జరిగే ఎన్నికలలో పెద్ద ఎత్తున ప్రచార జోరును ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు ముమ్మరం చేశాయి. ఈసారి ఎలాగైనా అధికారాన్ని కైవసం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేసింది ఇందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయి నాయకులు ప్రధానమంత్రి, హోం మంత్రి, బిజెపి అధ్యక్షులు, ఇతర్రతా జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దక్షిణాదిలో ముఖ్యంగా తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేయాలని రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బండి సంజయ్ నాయకత్వంలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో ఐదు విడతలుగా పాదయాత్రలు నిర్వహించి అధికార పార్టీని ఎండగట్టి భారతీయ జనతా పార్టీకి ఊపు తెచ్చారు. దీంతో రాష్ట్రంలో బిజెపి తన ప్రచారాన్ని కేంద్రం నుండి రాష్ట్రానికి వస్తున్న అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నయా లేదన్న విషయంపై తాము కేంద్రం నుంచి పంపిస్తున్న నిధులను, ఆరోగ్యశ్రీ, కిసాన్ యోజన పథకం, రైతు పెట్టుబడి పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో, వ్యవసాయ రంగానికి మద్దతు ధర ప్రకటించడం వంటి కేంద్రం నుండి వచ్చిన సహాయ సహకారాలు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తు లేదా అన్న విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి ప్రజలకు తెలియజేయడం గమనించదగ్గ విషయం. అయితే భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ఎన్నికల ప్రచారం రెండు నెలల ముందు నుండే ప్రారంభించింది. అధికారంలో ఉన్న పార్టీ అయినప్పటికీ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధి సంక్షేమ పథకాలైన రైతుబంధు 24 గంటల కరెంటు, పింఛన్, విద్య వైద్య విధానాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి మూడోసారి అధికారాన్ని కట్టబెడతాయన్న మితిమీరిన నమ్మకం కొంపముంచింది. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఈ దేశాన్ని సుమారు 60 సంవత్సరాల పాటు ఏకధాటిగా పరిపాలించిన వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా 2014లో తెలంగాణ ప్రకటించిన పార్టీ అయినప్పటికీ టిఆర్ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని చేపట్ట లేకపోయింది, 2018 లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పై విజయం సాధించలేకపోయింది. 2023 లో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలకు వెళ్తూ పనిలో పనిగా ప్రశ్నించే గొంతుకగా ముద్రపడిన తీన్మార్ మల్లన్న సైతం వాడుకుంది. అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. గడచిన పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతుంది. అయితే ప్రభుత్వం ప్రజలకు చేపట్టిన సంక్షేమ అభివృాఎద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందరికీ అందడం లేదన్న వాదన వినపడుతుంది. దీన్ని ఆసరాగా చేసుకొని ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని ఇటీవల హైదరాబాద్ తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ స్వయంగా ఆరు పథకాలను ప్రకటించడం గమనించదగ్గ విషయం. ఈ పథకాలు ప్రజలకు ఎంతగానో ఆకర్షించాయని చెప్పాలి. అయితే భారత రాష్ట్ర సమితి తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడితే అమలు చేయబోయే ఆరు పథకాలకు ముఖ్యంగా 500 రూపాయలకే గ్యాస్, కాంగ్రెస్ ఇస్తే, భారత రాష్ట్ర సమితి 400 రూపాయలకే ఇస్తామన్నది, 4000 రూపాయలు పింఛను ఇస్తామని కాంగ్రెస్ ప్రకటిస్తే, 5000 రూపాయలను పింఛన్ గా ఇస్తామని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది, అంతేకాకుండా రైతు పెట్టుబడి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం 15వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వడానికి సిద్ధం కాగా,

అదే స్థాయిలో భారత రాష్ట్ర సమితి 16 వేల రూపాయలను రైతులకు పెట్టుబడి కింద ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే భారత రాష్ట్ర సమితి ప్రకటించిన ఎన్నికల ప్రణాళిక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలు నుండి తీసుకొని కాపీ కొట్టిందని అయినప్పటికీ ఐదు సంవత్సరాలకు ఈ పథక ఫలితాలు అందించే విధంగా సంవత్సరానికి కొంత పెంచే విధంగా భారత రాష్ట్ర సమితి తన మేనిఫెస్టోను ప్రజలకు విడుదల చేసింది. ఈ విధంగా ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి తోపాటు బీఎస్పీ ఇతర్రతా పార్టీలు కూడా తమ ఎన్నికల ప్రచార మేనిఫెస్టో ప్రజల హామీల ప్రణాళికలు ప్రజల ముందు ఉంచుతున్నాయి. అయితే మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ఓటర్లు సుమారు నాలుగు కోట్ల మంది ఉండగా ఇందులో 30 శాతం మంది యువత ఓటర్లే ఉన్నారు. ఈసారి ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యువత నిర్ణయించింది. అయితే గతంలో యువత ఓట్లు తక్కువగా ఉండే అయినప్పటికీ యువత ఎక్కువ శాతం లో పాల్గొనలేదు. ఈసారి కొత్తగా ప్రభుత్వ లెక్కల ప్రకారం తాజా ఎలక్టోరల్ రోల్ డేటా ప్రకారం ఏడు లక్షల మంది తొలిసారి ఓటర్లు ఓటర్లుగా చేరినట్లు సమాచారం. 35 ఏళ్లలోపు ఓటర్లు 30% కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నందున, అన్ని పార్టీలు అభ్యర్థులు ఈ సెగ్మెంట్పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు తెలుస్తోంది. నిరుద్యోగుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమంలో నిరుద్యోగులను వాడుకున్న ఉద్యమ పార్టీ అయినా భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయింది. అయితే పోయిన చోట వెతుక్కోవాలన్న ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోనే పూర్తి చేయాలని లేకపోతే నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతాం అన్నట్లు యువతను రెచ్చగొడుతోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ యువతను చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో అయోధ్యలో ఈనెల 22వ తేదీన ప్రారంభించే రామ మందిరం లో యువతను ప్రచారానికి వాడుకుంటుంది. భవిష్యత్తులో యువత ఓట్లు తమ వైపు తిప్పుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది ఇలాంటి పరిస్థితుల్లో యువ ఓటర్ల నిర్ణయంతోనే తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో పార్లమెంటు స్థానాలు గెలుచుకునే అవకాశం లేకపోలేదు.

## భూ కాలుష్యాన్ని అరికట్టాలి

ప్రకృాఎతి ప్రసాదిత మైన భూమిని మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. మానవ జాతి మనుగడకు ఆధారమైన భూమిని శాస్త్ర సాంకేతికరంగాల్లో సంభవించిన పలు మార్పులను ప్రణాళికా రహితంగ అభివృాఎద్ధి పేరుతో విధ్వసం చేస్తు ఆహార కొరత ను సృాఎష్టించడం వల్ల దేశములో ఆకలి కేకలు రాజ్యమేలుతున్నాయి. ఆహారం జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తూ పర్యావరణ విధ్వంసం అప్రతిహతంగా కొనసాగుతోంది.

గృాఎహ వ్యర్థాలు చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలతో భూసారం దెబ్బతింటుంది. మన దేశములో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి .మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగము పెరిగింది.వస్తువుల నిలువ రవాణా లో ప్లాస్టిక్ ను అదికంగా ఉపయోగిస్తున్నారు .

వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్నివంధల సంవత్సరాల వరకు భూమి లో నాశనం కాకుండా నిలువ వుండడం వల్ల భూమి ఉత్పాదకత శక్తి తగ్గుతుంది.జాతీయ ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి ప్రజల ఆదా యాలు జీవన ప్రమాణాలు కొనుగోలు శక్తి ఆశించిన మేరకు పెరగలేదు. పశువులు' పక్షులు ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం 'పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం భారత్ లో ఏటా యాభై ఆరులక్షల టన్నుల చెత్త పోగుపడుతుంది.ఈ స్థితి ఇలానే కొనసాగితే2020 నాటికి దేశములో 12 బిలియన్ల చేత్తను శుభ్ర పరచడానికి వందల సంవత్సరాలు పడుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తన సర్వేలోవెల్లడించింది.పెరుగుతున్న భూకాలుష్యాన్ని అరికట్టే చర్యలు. కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలుభూకాలుష్యాన్నిఅరికట్టడానికిసమగ్రమైనవిధానాలనుఅమలుచేయాలి .

1)పెరుగుతున్న జనాభాను అరికట్టాలి. 2)భూమిఉత్పాదకతను పెంచాలి. 3)ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.

4)ప్లాస్టిక్ వినియోగం పైజరిమాన విధించాలి ప్రభుత్వం ఐర్లాండ్ దేశములో మాదిరి ప్లాస్టిక్ వినియోగం పై భారీ జరిమానాలువిధించాలి.మలేషియాదేశంలో జరిమానాల మూలంగా ప్లాస్టిక్ వినియోగం 94 శాతం తగ్గింది.

5)చిత్తడి నేలల పెంపకం సామాజిక వనాల పెంపకం చిట్టడవుల సంరక్షణ 6)ఉద్యాన వనాలు పబ్లిక్ పార్కులు ప్రజల రిక్రియేషన్ సౌకర్యాలు కలిగించాలి .7)పబ్లిక్ పార్కుల నిర్వహణ పాలనలో నగరాలలో రెసిడెన్షియల్ అసోసియేషన్స్ కుభాగస్వామ్యం కలిగించాలి . 8) పచ్చదనం పరిశుభ్రత 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాలలో స్వచ్ఛందంగా ప్రజల పౌరసమాజం భాగస్వామ్యం పెరగాలి.

9)భూమి ' నీరు సహజ వనరుల సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలి . 10)జీవావరణం' పర్యావరణం కాలుష్య నియంత్రణ సమన్వయము తో ఏక(ఒకే) కాలములో జరుగాలి. 11)ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన' చైతన్య' సదస్సులు ప్రభుత్వం 'స్వచంద సంస్థలు పౌరసమాజం 'యువత 'సామాజిక సాంస్కృాఎతిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించాలి. సమాజములో భూమి రక్షణ స్పృాఎహను స్ఫూర్తిని పెంచాలి.' రండి భూమిని కాపాడదాం భూమికి ప్రత్యామ్నాయం లేదు.భూమి రక్షణ సమాజం యొక్క సామాజిక బాధ్యతగా గుర్తెరిగి మసులుకుందాం.

12)ప్రకృాఎతి వ్యవసాయం 'సేంద్రియ వ్యవసాయ విధానాలను గ్రామీణ ప్రాంతాలలో విస్తృాఎత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. 13) పంటల అధికోత్పత్తి కొరకుభూమిని కాలుష్యం పరిచే రసాయనిక ఎరువులు' ఫెస్టిసైడ్స్ ( పురుగుమందుల)వాడకాన్ని తగ్గించాలి.14)నీటి నిలువ భూమికోత 'నివారణ నీటి కాలువల' నిర్వహణ విదానాలమీధ వ్యవసాయదారులతో వ్యవసాయ కూలీలు తో అవగాహనచైతన్యసదస్సులు నిర్వహించాలి.

15)భూకాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదు. చెత్త మరియు వ్యర్థాల శుద్ధి తగినంత రీసైక్లింగ్ పునరుత్పాధక శక్తుల అమలు పారిశ్రామిక మరియు దేశీయ వ్యర్థాలను శుద్ధి చేయడం ద్వారా ప్రకృాఎతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించడం ద్వారా నేల కాలుష్యాన్ని అరికట్టాలి. వర్షాల వల్ల వచ్చే వరదల తాకిడి నుండి భూమి కోతకు గురికాకుండా వరద నీటి నిలువ నిర్వహణను మెరుగు పరచాలి . చిన్న నీటి వనరులను గొలుసుకట్టు చెరువులను ప్రభుత్వం అభివృాఎధి చెయ్యాలి. భూమి పై జనాభాను పెంచగలం' కాని భూమిని పెంచలేం

16)సంప్రదాయేతర ఇందన వనరుల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి.

17)సోలార్ విద్యుత్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే కార్యాచరణతో ప్రభుత్వాలు ముందుకు వచ్చిభూరక్షణే జన రక్షణ అన్న స్పృాఎహను సమాజంలో కలిగించాలి. 18)ప్రకృాఎతి రక్షణే లక్ష్యంగా సమగ్ర ధరిత్రి విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలి.

19)పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగించాలి.

20)చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి. పుర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్ బ్యాగులనే వాడాలి. అవసరం లేనప్పుడు విద్యుత్తు బల్బులను వినియోగించ కూడదు..

21)భూమి సంరక్షణ పాటశాల కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టిభూమి రక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన చైతన్యం కలిపించాలి. మానవులు పరిశ్రమలు చేసే కాలుష్యం వల్ల గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుంది. సమస్త భూగోళం వినాశం దిశగా అడుగులు వేస్తోంది.

మన వారసులకు సిరి సంపదలుఅహ్లాధ కరమైన భూమిని కాకుండా కలుషిత మైన వాతావరణాన్ని వారసత్వ ఆస్తిగా ఇవ్వబోతున్న దుస్థితి రాకుండా జాగ్రత్త పడాలి.భూరక్షణే జనరక్షణ లక్ష్యంగా సమగ్రమైన భూరక్షణ విధానాలను ప్రభుత్వం అమలుచేయ్యాలి.

నేదునూరి కనకయ్య , 9440245771

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# భారీ నష్టాల్లో మార్కెట్లు.

. ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 706 పాయింట్లు నష్టపోయి 72,422 దగ్గర కొనసాగుతోంది. నిఫ్టీ 199 పాయింట్లు కుంగి 21,833 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.14 దగ్గర ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో భారతీ ఎయిర్టెల్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, నెస్లే ఇండియా, ఎన్టీపీసీ, పవర్గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, ఎంఅండ్ఎం, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.

అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఐరోపా సూచీలూ అదే బాటలో పయనించాయి. ఆసియా- పసిఫిక్ సూచీలు నేడు నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల్లో 0.38 శాతం తగ్గి 77.91 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం రూ.656.57 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.369.29 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.



## జీ తెలుగు సరికొత్త డాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ!




హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కాన్సెప్టతో రియాలిటీ షోలను అందిస్తున్న ఛానల్ జీ తెలుగు. ఆదివారం మరింత వినోదాన్ని అందించడానికి డ్రామా జూనియర్స్, తెలుగు మీడియం ఇస్కూల్ వంటి షోలతో అలరించిన జీ తెలుగు ఈ వారం నుంచి మరో సరికొత్త షోతో మీ ముందుకు రానుంది. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడితో కలిసి డ్యాన్స్లో తమ ప్రతిభను నిరూపించుకునే షో సూపర్ జోడీ. ప్రముఖ యాంకర్ ఉదయభాను హోస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది జోడీలు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. ప్రేక్షకులకు అద్భుతమైన వినోదం అందించడానికి సిద్ధమైన సూపర్ జోడీ జనవరి 28న ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్ర 9 గంటలకు, మీ అభిమాన ఛానల్ జీ తెలుగులో ప్రసారం అవుతుంది.తెలుగు టెలివిజన్ లో బిగ్గెస్ట్ సెలబ్రిటీ డాన్స్ రియాలిటీ షోగా ప్రేక్షకులను అలరించనున్న సూపర్ జోడీలో ఎనిమిది జంటలు టైటిల్ కోసం పోటీపడతారు. ఈ షోకు ఎవర్ గ్రీన్ నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ మాస్టర్ రఘు, అందాల హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.

## స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ టెక్నాలజీతో డిస్కవరీ స్పోర్ట్



ముంబై - దేశంలో కొత్త డిస్కవరీ స్పోర్ట్ను జెఎల్ఆర్ ఇండియా ప్రారంభిం చిం ది. డిస్కవరీ స్పోర్ట్ ఏడు సీట్ల వరకు డిజైన్తో ఆధునిక లగ్జరీని తలదన్నే కొత్త ఇంటీరియర్. జెఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబా మాట్లలాడుతూ: కొత్త డిస్కవరీ స్పోర్ట్ డిజైన్ ద్వారా బహుముఖమైనది మరియు విలాసవంతంగా రోడ్డుపైకి రావడానికి ఇష్టపడే చురుకైన కుటుంబాలకు సరైనది. ఇది బహుముఖ ఇంటీరియర్, సామర్థ్యం యొక్క విస్తృతి అలాగే సహజమైన సాంకేతికతతో కూడిన క్యారెక్టర్ఫుల్, మోడ్రన్, కాంపాక్ట్ ఎస్యువి, ఇది కుటుంబం కోసం ప్రతి ప్రయాణాన్ని అత్యంత సౌకర్యం మరియు భద్రతతో కూడినదిగా చేస్తుందన్నారు.

## బెంగుళూరు లో మోక్సీ హెూటల్స్ ప్రారంభం



మారియట్ బోన్వోయ్ 30కి పైగా అసాధారణమైన హోటల్ బ్రాండ్ల పోర్ట్ఫోలియోలో భాగమైన మోక్సీ హోటల్స్, భారతదేశంలో బ్రాండ్ అరంగేట్రం గుర్తుగా మోక్సీ బెంగళూరు ఎయిర్పోర్ట్ ప్రెస్టీజ్ టెక్ క్లౌడ్ను ప్రారంభించింది. ఉల్లాసభరితమైన వైవుకు పరిచయం చేస్తూ, హోటల్ స్థానికులు మరియు ప్రయాణికులు ఆహ్లాదకరమైన మరియు సాహసోపేతమైన తిరోగమనాన్ని కోరుకునే వారికి సరైన సామాజిక కేంద్రంగా సెట్ చేయబడింది.

కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం బెంగళూరు నుండి కేవలం 10 నిమిషాల దూరంలో ఉన్న మెక్సీ ఐకానిక్ సైట్లు మరియు రాబోయే ప్రధాన ప్రాజెక్టుకు సమీపంలో ఉంది. ఈ విషయంపై దక్షిణాసియా, మారియట్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రంజు అలెక్స్ మాట్లాడుతూ మేము మా హోటళ్ల పోర్ట్ఫోలియోను పెంచుకుంటూనే, మాక్సీ బెంగుళూరు ఎయిర్పోర్ట్ ప్రెస్టీజ్ క్లౌడ్ను ప్రారంభించడం ద్వారా మాక్సీ హోటల్స్ యొక్క ఉల్లాసభరితమైన స్వభావాన్ని బెంగుళూరులో శక్తివంతం చేయడానికి మనం నిజాయితీగా ఉండగలగడంలో గర్వపడుతున్నాము అని చెప్పారు.

## ఎస్బిఐ లైఫ్ - స్మార్ట్ ప్లాటినా అష్యూర్

SBI Life - Smart
PLATINA
ASSURE

జీవిత ప్రయాణం అనేది అనేక నిర్ణయాల శ్రేణి, ప్రతి ఒక్కటి పరిపూర్ణమైన భవిష్యత్తు వైపు మన మార్గంలో ఒక మెట్టు లా నిలుస్తుంది. మన ప్రియమైన వారిని అనిశ్చితి నుండి రక్షించడం ద్వారా మన ఆకాంక్షలను సాధించడానికి, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మనం కృషి చేస్తాము. ఈ అవసరాన్ని తీర్చడానికి, ఎస్బిఐ లైఫ్ ఇప్పుడు స్మార్ట్ ప్లాటినా అష్యూర్ తీసుకువచ్చింది. ఇది ఒక గ్యారెంటీ రిటర్న్ సేవింగ్స్ ప్లాన్ లా లైఫ్ కవర్ను అందిస్తుంది, ప్రియమైన వారిని కాపాడుతుంది మరియు జీవితంలో కోరుకున్న లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది. సాంప్రదాయ బీమాకు మించి, ఇది ఒక ఇండివిడ్యువల్ , నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ లైఫ్ ఎండోమెంట్ అస్యూరెన్స్ సేవింగ్స్ ప్రోడక్ట్. ఇది అంకితమైన ఆర్థిక సహచరుడిగా పనిచేస్తుంది. అందువల్ల, ఇది మీ ప్రియమైన వారిని రక్షించడమే కాకుండా మీరు కష్టపడి సంపాదించిన డబ్బు మీ కోసం కష్టపడి పని చేస్తుందని నిర్ధారిస్తుంది . ఊహించని పరిస్థితుల్లో, డెత్ బెనిఫిట్ వస్తుంది, వార్షిక ప్రీమియం కంటే 10 రెట్లు అధికంగా లేదా చెల్లించిన మొత్తం ప్రీమియంలలో 105% అందించడం ద్వారా మీ ప్రియమైన వారికి ఆర్థిక భద్రతను అందజేస్తుంది★. జీవితం ఊహించని మలుపు తిరిగినా మరియు భవిష్యత్తులో ప్రీమియంలను చెల్లించడం మీకు సవాలుగా అనిపించినా, తగ్గించబడిన పెయిడ్-అప్ విలువ ఫీచర్ మీ పొదుపులో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది, కనీసం 2 పూర్తి పాలసీ సంవత్సరాల ప్రీమియంలు చెల్లించబడి ఉంటే, జీవితంలోని అనిశ్చితులను నావిగేట్ చేయవచ్చు. .

# కృత్రిమమేధతో అయోధ్యలో భద్రతా సేవలు

అయోధ్య, : జనవరి 22, న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక సంఘటనగా నిర్ణయించబడింది మరియు తత్ఫలితంగా, ఈవెంట్ యొక్క భద్రతా సేవలు కృత్రిమ మేధ- ఇంటిగ్రేటెడ్ కెమెరా నిఘా రూపంలో గణనీయమైన సాంకేతిక అప్గ్రేడ్ను పొందుతున్నాయి. దేశంలోని ప్రీమియర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంప్లిమెంటేషన్ ఎనేబుల్, కంపెనీ అగ్రగామి ఆడియో మరియు వీడియో అనలిటిక్స్ సాఫ్ట్వేర్ మరియు మేనేజ్మెంట్ ప్లాట్ఫారమ్ స్టాక్యూ టెక్నాలజీస్ అయిన జవారీస్ ద్వారా అయోధ్యలో భద్రతను ఏర్పాట్లు చేస్తోంది. .

ఈ విజయంపై స్టాక్ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకుడు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అతుల్ రాయ్ మాట్లాడుతూ, అయోధ్య రామమందిరం యొక్క రాబోయే ప్రారంభోత్సవం మన దేశానికి అద్భుతమైన చారిత్రాత్మక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన సంఘటన, మరియు మా సేవలను అందించడానికి మేము గర్విస్తున్నాము. ఈవెంట్ పటిష్టమైన భద్రతా ఫ్రేమ్వర్క్లో జరుగుతుందని నిర్ధారించడానికి ఈ సందర్భంగా సేవలు. మా కృత్రిమ మేధ-ఆధారిత ఆడియో వీడియో అనలిటిక్స్ ప్లాట్ఫారమ్ జవారీస్ ద్వారా ఆధారితమైన నిఘా కెమెరాలు బెదిరింపులు మరియు అనుమానాస్పద కార్యకలాపాల కోసం ఈవెంట్ను పర్యవేక్షిస్తాయి మరియు అధికారులకు నిజ-సమయ హెచ్చరికలను ప్రసారం చేస్తాయి. అంచనా వేయబడిన ప్రేక్షకులు మరియు ఉన్నత స్థాయి వ్యక్తుల ఉనికిని పరిగణనలోకి తీసుకుంటే, అటువంటి ముఖ్యమైన ఈవెంట్కు అత్యుత్తమ అత్యాధునిక భద్రతా సేవలను అందజేయడం చాలా ముఖ్యమైనది అని అన్నారు.

## హీరోస్ విలన్స్' - 'స్ట్రెంత్ స్టంట్స్' కథలను కాప్చర్ చేసిన కార్తీ



ముంబై, : దేశంలో డబ్ల్యుడబ్ల్యుఇ అధికారిక ప్రసారకర్త న సోనీ స్పోర్ట్స్ నెట్ వర్క్, డబ్ల్యుడబ్ల్యుఇ అభిమాని, సౌత్ సినీ సూపర్ స్టార్ కార్తీ నటించిన రెండు బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రారంభించింది. ఇది దక్షిణాది మార్కెట్లలో డబ్ల్యుడబ్ల్యుఇ చుట్టూ కస్టమైజ్డ్, స్థానికంగా క్యూరేటెడ్ కంటెంట్ కు దాని నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది. ఈ డైనమిక్ నటుడు డబ్ల్యుడబ్ల్యుఇ యొక్క ప్రత్యేకమైన 100% స్వచ్ఛమైన క్రీడా వినోదానికి తన సొంత గొంతును అందించాడు, హీరోలు మరియు విలన్లు, అసాధారణమైన బలం మరియు విన్యాసాలతో ఒకరికొకరు అనుబంధంగా ఉంటారు. ఈ చిత్రాలు అభిమానులను వారి అభిమాన డబ్ల్యుడబ్ల్యుఇ సూపర్ స్టార్లకు దగ్గరగా ఉంచడంలో, ప్రతి వారం వారు తీసుకువచ్చే అన్ని మైండ్ బ్లోయింగ్ యాక్షన్లకు అదనంగా ఉన్నాయి. ఈ సందర్భంగా సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా డిస్ట్రిబ్యూషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్, స్పోర్ట్స్ బిజినెస్ విభాగాధిపతి రాజేష్ కౌల్ మాట్లాడుతూ, డబ్ల్యుడబ్ల్యుఇకి దక్షిణ భారతదేశంలో చాలా బలమైన అభిమానులు ఉన్నారు. ఈ ప్రాంతానికి దేశంలో దాని రీచ్ లో 41% వాటా ఉంది. భారతదేశంలో డబ్ల్యుడబ్ల్యుఇ నివాసంగా, కార్తీతో కలిసి పనిచేయడానికి, ప్రేక్షకులను ప్రతిధ్వనించే తమిళ, తెలుగులలో అసాధారణ కథలను అందించడానికి మా ప్రయత్నాలను కొనసాగించడానికి మేము ఎంతో ఉత్సుకతతో ఉన్నాము అని చెప్పారు.

సూపర్ స్టార్ కార్తీ మాట్లాడుతూ, డబ్ల్యుడబ్ల్యుఇలో హీరోలు, విలన్ల పాత్రలను పోషించడం ఖచ్చితంగా నాకు మరవురాని అనుభవం. వారిని యాక్షన్ లో చూడటం చాలా ఆనందంగా ఉంది. డబ్ల్యుడబ్ల్యుఇకి భారతదేశంలో, ముఖ్యంగా దక్షిణాది మార్కెట్లో భారీ ఫాలోయింగ్ ఉంది. ఒక అభిమానిగా, సోనీ స్పోర్ట్స్ నెట్ వర్క్, డబ్ల్యుడబ్ల్యుఇతో కలిసి పనిచేయడం నాకు థ్రిల్లింగ్ గా ఉంది అని తెలిపారు.

## తెలంగాణ 'టాప్ పెర్ఫార్మర్'గా డిపిఐఐటి




పటిష్టమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంలో తెలంగాణ యొక్క దృఢమైన నిబద్ధత, డిపిఐఐటి స్టేట్ స్టార్టప్ ర్యాంకింగ్స్ 2022 నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2023లో ప్రతిష్టాత్మకమైన అత్యున్నత ప్రదర్శనకారుడు స్థానంతో గుర్తింపు పొందింది. ఈ సన్మానం సందర్భంగా ప్రశంసలు అందజేయబడ్డాయి. న్యూఢిల్లీలో జాతీయ స్టార్టప్ దినోత్సవం సందర్భంగా కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖల మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో జరిగింది. డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ రాష్ట్ర స్టార్టప్ ర్యాంకింగ్స్ యొక్క నాల్గవ ఎడిషన్ను నిర్వహించింది, సమగ్రమైన మరియు అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల సహకార ప్రయత్నాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. స్టేట్ స్టార్టప్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ 2022, కఠినమైన మరియు ఫలితాలతో నడిచే వ్యూహం, 33 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఐదు విభాగాల్లో ప్రతిస్పందనలను విశ్లేషించింది - ఉత్తమ ప్రదర్శనకారులు, అత్యుత్తమ ప్రదర్శనకారులు, నాయకులు, ఔత్సాహిక నాయకులు మరియు అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలు. టి-హబ్, టిఎస్ఐసి, టి-వర్క్, వుయ్ హబ్ రిచ్, టాస్క్ తో సహా తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనేబుల్స్ రాష్ట్ర ప్రారంభ కార్యక్రమాల విజయంలో కీలక పాత్ర పోషించాయి. పర్యావరణ వ్యవస్థకు ముఖ్యమైన సహకారులు మహంకాళి శ్రీనివాస్ రావు, టి-హబ్, సిఇఒ, ఆనంద్ రాజగోపాలన్, టి-వర్క్స సిఇఒ, ర్శ్మీ పింపాలే, సిఇఒ, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్), డాక్టర్ శాంతా థౌతం, చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, తెలంగాణ ) మరియు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వ ఇన్నోవేషన్ హెడ్ ప్రణయ్ కుమార్ నల్లా, రాష్ట్రంలో స్టార్టప్ వృద్ధిని నడపడంలో వీరి ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయి.

## టాటా మోటార్స్తో జతకట్టిన మహేష్ కార్గో మూవర్స్




మందులను రవాణా చేయడం అనేది కేవలం ప్యాకేజీలను తరలించడం కంటే ఎక్కువ. ఆరోగ్య ప్రభావాలను నివారించడానికి ఫార్మసీలు సరైన మందులను సరైన ప్రదేశానికి సకాలంలో అందించడం చాలా ముఖ్యం. తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో, మందులు అందుబాటులో లేకపోవడం తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. టెంపరేచర్-సెన్సిటివ్ మందులు, టీకాలు, బయోలాజిక్స్ లను అవి రోగులపై వాటి ప్రభావం, భద్రతను అందించేలా జాగ్రత్తగా నిర్వహించాలి. మహేష్ కార్గో మూవర్స్ ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో రిఫ్రిజిరేటెడ్ ట్రాన్స్పోర్టేషన్లో ప్రముఖ కంపెనీలలో ఒకటి.

టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ మాట్లాడుతూ, మా నిబద్ధత కస్టమర్లకు మించినది. మహేశ్ కార్గో మూవర్స్ విజయంలో మా పాత్ర పట్ల మేం గొప్పగా గర్విస్తున్నాం. మేం శ్రేష్ఠత పట్ల మా అచంచలమైన అంకిత భావాన్ని ప్రదర్శిస్తాం. మా భాగస్వామ్యం ద్వారా, నాణ్యత పట్ల మా నిబద్ధతను, ఎంసీఎం విజయాలకు మా సమగ్ర సహకా రాన్ని మేం నొక్కిచెబుతున్నాం. మా వినియోగదారులందరికీ, మరీ ముఖ్యంగా మా డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వడం మా ప్రధాన్య అంశంగా ఉంది. అధిక ఉత్పాదకత మరియు సౌకర్యం కోసం అసాధారణమైన వాహనాలను అందించడమే మా తిరు గులేని లక్ష్యం. లావాదేవీలకు అతీతంగా సంబంధాలను ఏర్పరచుకోవడం ప్రతి ఒక్కరూ గౌరవంగా భావించే విలువైన సమా జాన్ని ప్రోత్సహిస్తుంది. కేవలం కస్టమర్ అంచనాలను అందుకోవడం మాత్రమే కాకుండా, నిరంతరం వినడం, నేర్చుకోవడం, ఆవిష్కరణలు చేయడం చాలా ముఖ్యం, మా వృద్ధికి మూలస్తంభం. నమ్మదగిన భాగస్వామిగా ఉండాలనే మా నిబద్ధతలో మా విజయం లోతుగా పాతుకుపోయింది అని అన్నారు.

## దావోస్లో అదానీ పోర్ట్ఫోలియో కంపెనీలతో

# టి. సర్కారు అవగాహన ఒప్పందాలు




దావోస్ : ప్రపంచ ఆర్థిక వేదిక 2024లో రూ. 12,400 కోట్ల పెట్టుబడుల కోసం ప్రపంచంలోని అతిపెద్ద మౌలిక సదుపాయాల కల్పన సంస్థల్లో ఒకటైన అదానీ పోర్ట్ఫోలియో, తెలంగాణ ప్రభుత్వం ఈరోజు నాలుగు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో సంతకాలు జరిగాయి.

అదానీ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ రాబోయే 5-7 సంవత్సరాలలో పునరుత్పాదక శక్తితో నడిచే 100 ఎండబ్ల్యూ డేటా సెంటర్లో రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా సమర్థమైన సరఫరాదారుల స్థావరాన్ని అభివృద్ధి చేయడానికి ఏఈఎల్ స్థానిక ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్లతో కలిసి పని చేస్తుంది. ఇది ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 600 మందికి ఉపాధిని కల్పిస్తుంది.

అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కోయబెస్తగూడెంలో 850 మెగావాట్లు మరియు నాచారంలో 500 మెగావాట్ల రెండు పంపు నిల్వ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి 5,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టనుంది.

అంబుజా సిమెంట్స్ వచ్చే ఐదేళ్లలో 6 ఎంటీపీఏ సిమెంట్ ప్లాంట్ను ఏర్పాటు చేసేందుకు రూ. 1,400 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. యూనిట్ 70 ఎకరాల్లో ఏర్పాటు చేయబడుతుంది మరియు అంబుజా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దాదాపు 4,000 మందికి ఉపాధి కల్పించనుంది.

అదానీ ఏరోస్పేస్ పార్క్లో కౌంటర్ డ్రోన్ మరియు క్షిపణి వ్యవస్థల పరిశోధన, అభివృద్ధి, రూపకల్పన, తయారీ మరియు ఏకీకరణ కోసం సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ లిమిటెడ్ 10 సంవత్సరాలలో రూ. 1,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి చేయబడిన పర్యావరణ వ్యవస్థ భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది మరియు 1,000 మందికి పైగా ఉపాధిని అందిస్తుంది.

## టైడ్ బ్రాండ్ అంబాసిడర్గా షారూఖ్ ఖాన్

హైదరాబాద్, : ప్రపంచంలో నెంబర్ వన్ డిటర్జెంట్ బ్రాండ్ టైడ్.. టైడ్ మాటిక్ లిక్విడ్, టైడ్ పాడ్స్ వంటి కొత్త వాష్ కేర్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్ ను బ్రాండ్ అంబాసిడర్గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో సూపర్ స్టార్ టైడ్ను అస్లీ/రియల్ ఎస్ ఆర్ కే - స్టెయిన్ రిమూవల్ కింగ్గా సిఫార్సు చేశారు. టైడ్తో ఈ సహకారం కేవలం బ్రాండ్ను ఆమోదించడం మాత్రమే కాదని, ఇది పరిపూర్ణ భాగస్వామ్యం అన్నారు. టైడ్ మెరుగైన పనితీరు, మరకలను తొలగించే సామర్థ్యం వినియోగదారుల లాండ్రీ అవసరాలను తీరుస్తుందన్నారు.

ఈ సందర్భంగా పీ జీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, వైస్ ప్రెసిడెంట్ ముక్తా మహేశ్వరి మాట్లాడుతూ ప్రపంచంలో నెంబర్ వన్ డిటర్జెంట్ బ్రాండ్కు నిలయమైన పీ జీ ప్రాధాన్యతను పెంచే క్రమంలో రోజువారీ వినియోగదారుల అవసరాలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందన్నారు. షారూఖ్ ఖాన్తో భాగస్వామ్యం, స్టెయిన్ రిమూవల్ కింగ్గా న్యూ అండ్ ఇంప్రూవ్డ్ టైడ్ని ఆమోదించడం పట్ల సంతోషిస్తున్నామని తెలిపారు.




## 19న ఈ ప్యాక్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్

ఈ ప్యాక్ డ్యూరబుల్ లిమిటెడ్ , తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ను సంబంధించి తమ బిడ్ / ఆఫర్ను జనవరి 19, 2024 శుక్రవారం తెరవనుంది.

రూ. 10 ముఖ విలువ గల ఈక్విటీ షేర్ల మొత్తం ఆఫర్ పరిమాణం రూ. 4,000 మిలియన్ల వరకు (రూ. 400 కోట్లు ఉంటుంది. ఈ ఆఫర్ లో 10,437,047 వరకూ ఈక్విటీ షేర్లు విక్రయించనున్నారు.

యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ గురువారం, జనవరి 18, 2024. బిడ్/ఆఫర్ కోసం శుక్రవారం, జనవరి 19, 2024న తెరవబడుతుంది మరియు మంగళవారం, జనవరి 23, 2024న ముగుస్తుంది.ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ నుండి వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ యొక్క నిర్దిష్ట బకాయి/ రుణాలు పాక్షికంగా లేదా పూర్తిగా, రీపేమెంట్ మరియు / లేదా ముందస్తు చెల్లింపు మరియు తయారీ సౌకర్యాల విస్తరణ / ఏర్పాటు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనం కోసం ఉపయోగించాలని కంపెనీ ప్రతిపాదిస్తోంది.యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, డిఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ మరియు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఈ ఆఫర్కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.

## టెక్కలిలో ఐసిఐసిఐ బ్యాంక్ శాఖ ఆరంభం





శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా టెక్కలి లో ఐసిఐసిఐ బ్యాంక్ తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నగరంలో బ్యాంక్కి ఇది మొదటి శాఖ కాగా జిల్లాలో ఆరవ శాఖ. ఈ శాఖలో ఏటిఎం- కమ్-క్యాష్ రీసైక్లర్ మెషిన్ ఉంది, ఇది వినియోగదారులకు 24 గంట లూ నగదు డిపాజిట్ మరియు ఉపసంహరణ సేవలను అందిస్తుం ది. జిల్లా సబ్ కలెక్టర్ మరియు సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ నూరుల్ క్వమేర్ ఐ.ఎ.ఎస్ ఈ శాఖను ప్రారంభించారు.సేవింగ్స్ మరియు కరెంట్ ఖాతాలు సహా విస్తృత శ్రేణి ఖాతాలు , ట్రేడ్ మరియు ఫారెక్స్ సేవలు, ఫిక్స్ మరియు రికరింగ్ డిపాజిట్లు, రుణాలు- వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం, ఆటో లోన్ మరియు గోల్డ్ లోన్ - తో పాటుగా చెల్లింపులు మరియు కార్డ్ సేవలతో సహా సమగ్రమైన సేవలను ఈ శాఖ అందిస్తుంది. ఎన్ఆర్ఐ కస్టమర్లకు సైతం బ్యాంకింగ్ సేవలను కూడా ఈ శాఖ అందిస్తుంది. ఇది తమ ప్రాంగణంలో లాకర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. ఇది ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు సోమవారం నుండి శుక్రవారం వరకు మరియు నెలలో మొదటి, మూడవ మరియు ఐదవ శనివారాలలో పనిచేస్తుంది.

## నెల్లూరులో బెనెల్లికీవే ఎక్స్ క్లూజివ్ షోరూం




తమ ప్రత్యేకమైన మోడల్స్ తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బెనెల్లీ కీవే ఇండియా నెల్లూరు లో తన సరికొత్త షోరూమ్ ని ప్రారంభించింది . ఈ బ్రాండ్ న్యూ స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ గ్యాలరీ ఫెసిలిటీ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా నెల్లూరు చుట్టు పక్కల ప్రాంతాల్లో సేల్స్ మరియు సర్వీసు సేవలు అందించేందుకు ఇక్కడ షోరూమ్ ని ఏర్పాటు చేసింది బెనెల్లీ కీవే. హరీష్ గ్రూప్ బ్యానర్ క్రింద ఈ షోరూమ్ ని నెల్లూరు లో హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బెనెల్లీ కీవే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వికాస్ జబఖ్ గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, భారతదేశం అంతటా ఉన్న మా వినియోగదారులకు మరింత దగ్గరయ్యేందుకు మేము మా డీలర్షిప్ నెట్వర్క్ ను వేగంగా విస్తరిస్తున్నాము. ఈ విస్తరణ బెనెల్లీ మరియు కీవే వంటి ప్రఖ్యాత బ్రాండ్ల నుండి క్లాస్-లీడింగ్ సూపర్బైక్లను అందించడమే కాకుండా సాటిలేని కస్టమర్ సర్వీస్ను కూడా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుంది. మేము హరీష్ గ్రూప్తో భాగస్వామిగా అయినందుకు సంతోషిస్తున్నాము. వీరి ద్వారా బ్రాండ్కు పేరుగాంచిన క్లాస్-లీడింగ్ కస్టమర్ సర్వీస్ను అందించగలమని మేము విశ్వసిస్తున్నాము. ప్రత్యేకించి కస్టమర్-షోరూమ్ కి వచ్చినప్పుడు మొదటి మనం ప్రవర్తించే విధానమే వారికి కంపెనపై నమ్మకం పెరిగేలా చేస్తుంది అని అన్నారు

## 'ఫ్యూచర్ ఫెస్ట్' ప్రకటించిన సామ్సంగ్




గురుగ్రామ్, భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, నియో క్యూఎల్ఈడి 4కె, 8కె, ఓఎల్ఈడి , క్యూఎల్ఈడి , క్రిస్టల్ 4కె యుహెచ్డి టీవీలు వంటి తన ప్రీమియం, 55-అంగుళాలు, అంతకంటే ఎక్కువ పెద్ద స్క్రీన్ టెలివిజన్లపై వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు, ఆకర్షణీ యమైన క్యాష్బ్యాక్లను అందించడానికి 'ది ఫ్యూచర్ ఫెస్ట్'ని ప్రకటించింది. 'ది ఫ్యూచర్ ఫెస్ట్' అనేది ఈ గణ తంత్ర దినోత్సవం రోజున డాల్బీ అట్మాస్, న్యూరల్ ఏఐ క్వాంటం ప్రాసెసర్, ఏఐ అప్స్కేలింగ్తో సినిమాటిక్ ఆడియో-విజువల్ అనుభవం యొక్క భవిష్యత్తుకు అప్గ్రేడ్ కావడానికి వినియోగదారులకు ఒక గొప్ప అవకాశం. ఇది జనవరి 31, 2024 వరకు అమలులో ఉంటుంది.

సామ్సంగ్ ఫ్యూచర్ ఫెస్ట్ అనేది ఆవిష్కరణల వేడుక. గృహ వినోదంలో సరికొత్త ఏఐ శక్తివంతమైన అధునాత నలను వినియోగదారులకు అందించడంలో మా నిబద్ధతను చాటుతుంది. మా ప్రీమియం టీవీలు ఉత్కంఠ భరితమైన చిత్రం, ధ్వని నాణ్యత, అద్భుతమైన డిజైన్లను అందిస్తాయి. వాటిని హైపర్-కనెక్ట్ చేసిన అనుభవా న్ని అందించడానికి వినియోగదారుల ఇళ్లకు కేంద్రబిందువుగా చేస్తాయి. ఫ్యూచర్ ఫెస్ట్ ఒప్పందాలు వినియోగ దారులకు తమ టీవీలను భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న ఉత్పత్తులకు అప్గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తా యి అని సామ్సంగ్ ఇండియా విజువల్ డిస్ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్దీప్ సింగ్ అన్నారు.

## మెడికల్ బోర్డు అన్ ఫిట్ కోసం మోసగాళ్లను నమ్మకండి

● కార్మికులను మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు, ● సింగరేణి సిఎండి ఎన్. బలరామ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అనారోగ్య కారణాల తో విధి నిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నా మని,ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్ ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే వాటిని నమ్మొద్దని సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులందరినీ సింగరేణి సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి అన్ ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. అన్ ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని తెలిపారు.ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్పి తాము అన్ ఫిట్ చేయిస్తామని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని..అలాంటి వారి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు.కార్మికుల్ని వంచిస్తున్న ఇటువంటి మోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇలాంటి మోసగాళ్లపై నిఘా పెట్టాల్సిం దిగా పోలీసు శాఖను కూడా అప్రమత్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని, ఇప్పటికే సుమారు 16,000 మంది ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందన్నారు.



# ప్రమాదం అంచున చైనా

● కరోనా జాతికి చెందిన ప్రమాదకర వైరస్‌పై ప్రయోగాలు..?
● కరోనా తదుపరి ఆర్థిక పతనం నుంచి ఇప్పుడే కోలుకుంటున్న దేశం
● సార్స్-కోవిడ్-2కు చెందిన జిఎక్స్‌పి2వి అనే ఉపరకంపై చైనా శాస్త్రవేత్తలు ప్రయోగాలు
● ఈ ప్రమాదకర ఉపరకం మరణాల రేటు 100 శాతం!
● ప్రపంచ దేశాలపై జీవాయుధంగా ప్రయోగించాలని వ్యూహం





బీజింగ్: ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి పుట్టుక రహస్యం ఇప్పటికీ వీడనేలేదు. ఈ వైరస్ను చైనా నే సృష్టించిందని, దాన్ని ప్రపంచదేశాలపై జీవాయుధంగా ప్రయోగించాలని భావించిందనే విశ్లేషణలు వ్యక్తమయ్యాయి. డ్రాగన్ మాత్రం వీటిని ఎప్పటికప్పుడు కొట్టిపారేస్తూనే ఉంది. ఏదేమైనా కొవిడ్ భయాల నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం కుదుటపడుతోంది. ఈ క్రమంలోనే మరో ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. కరోనా జాతికి చెందిన మరో ప్రమాదకర వైరస్పై బీజింగ్ ప్రయోగాలు చేస్తున్నట్లు అంతర్జాతీయంగా మీడియా కథనాలు వెలువడుతున్నాయి. దాని మరణాల రేటు 100 శాతంగా ఉన్నట్లు తెలుస్తోంది.

వుహాన్లో జరిపిన ఓ అధ్యయనంతో ఈ విషయం బయటపడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఆ అధ్యయన వివరాల ప్రకారం.. సార్స్-కోవి-2కు చెందిన జిఎక్స్‌పి2వి అనే ఉపరకంపై చైనా శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ఇది 2017లో వెలుగుచూసిన జీఎక్స్ ఉత్పరివర్తనంగా తెలుస్తోంది. గతంలో దీన్ని మలేషియన్ పాంగోలిన్స్ జంతువుల్లో గుర్తించారు.

జిఎక్స్‌పి2విమ్యుటేటెడ్ వెర్షన్ను శాస్త్రవేత్తలు ఎలుకలపై ప్రయోగించారట. వాటిపై ఈ వైరస్ తీవ్ర ప్రభావం చూపించిందని, ఎనిమిది రోజుల్లోనే ఎలుకలన్నీ మరణించాయని అధ్యయనం వెల్లడించింది. దీని కారణంగా ఎలుకల ఊపిరితిత్తులు, ఎముకలు, కళ్లు, మెదడు దెబ్బతిన్నాయని తెలిపింది. బరువు తగ్గి బలహీనంగా మారాయని, కొన్ని రోజుల్లోనే కనీసం నడవలేని స్థితికి వాటి ఆరోగ్యం క్షీణించినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ చాలా ప్రమాదకరమైందని అధ్యయనం పేర్కొంది.

ఇది మనుషులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే దానిపై స్పష్టత లేనప్పటికీ.. దాదాపు ఇలాంటి లక్షణాలే ఉండొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. జిఎక్స్‌పి2వి వైరస్తో మనుషులకు పెను ముప్పు వాటిల్లనుందని అర్థమవుతోంది అని అధ్యయనకారులు పేర్కొన్నారు. దీంతో డ్రాగన్ ప్రయోగాలు ప్రపంచాన్ని భయాందోళనకు గురిచేస్తున్నాయి. కాగా.. తాజా ప్రయోగాలతో వుహాన్ ల్యాబు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది. ఇక్కడి నుంచే కరోనా వైరస్ లీక్ అయ్యిందనే ఆరోపణలున్న విషయం తెలిసిందే.

గతంలో కరోనా కారణంగా సంక్షోభాలను ఎదుర్కొన్న చైనా తాజా పరిణామాల నేపథ్యంలో పుంజుకుంటోంది. చైనా ప్రధాని లీ కియాంగ్ మంగళవారం దావోస్లో మాట్లాడుతూ చైనా ఆర్థిక వ్యవస్థ వ్యాపారం కోసం తెరిచి ఉందని మరియు దాని విస్తారమైన జనాభా వేగంగా మరింత పట్టణంగా మారడం మరియు దాని మధ్యతరగతి పెరుగుతుందని అంచనా వేయబడినందున విదేశీ పెట్టుబడులకు మళ్లీ అవకాశాలు పుంజుకున్నట్టు చెప్పారు.

దావోస్లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో వ్యాపార నాయకులను ఉద్దేశించి లీ కీలక ప్రసంగంలో మాట్లాడుతూ చైనా ఆర్థిక వ్యవస్థ పుంజుకుందని మరియు పైకి కదిలిందని, 2023లో అధికారిక లక్ష్యం 5 శాతం కంటే దాదాపు 5.2 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది.

చైనా ఆర్థిక వ్యవస్థ స్థిరమైన పురోగతిని సాధిస్తోందని, దాని పనితీరులో హెచ్చు తగ్గులను నిర్వహించగలదని మరియు ప్రపంచ ప్రోత్సాహాన్ని అందించడం కొనసాగుతుందని, దాని దీర్ఘకాలిక వృద్ధి యొక్క మొత్తం ధోరణి మారదని ఆయన అన్నారు.

ఈ వారం ప్రపంచ ఎకనామిక్ ఫోరంలో పెద్ద ప్రభుత్వ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న లీ, 2017లో అధ్యక్షుడు జి జిన్పింగ్ తర్వాత స్విస్ స్కీ రిసార్ట్లో ప్రపంచ వ్యాపార మరియు రాజకీయ ప్రముఖుల సహకారం మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి ఆరోగ్యకరమైన పోటీ కీలకమని చైనా ప్రీమియర్ అన్నారు, ప్రపంచం పోటీకి అడ్డంకులను తొలగించి పర్యావరణ వ్యూహాలు మరియు అంతర్జాతీయ శాస్త్రీయ మార్పిడిపై సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రపంచ సరఫరా గొలుసులను స్థిరంగా మరియు సున్నితంగా ఉంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా లీ హైలైట్ చేశారు. అభివృద్ధిపై ప్రపంచ దేశాల సహకారం ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

1.4 బిలియన్ల జనాభాతో వేగంగా పట్టణీకరణ చెందుతున్న చైనా, మొత్తం ప్రపంచ డిమాండ్ను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని లీ చెప్పారు. చైనా తన ఆర్థిక వ్యవస్థను తెరవడానికి దృఢంగా కట్టుబడి ఉందని మరియు తన అవకాశాలను పంచుకోవడానికి అనుకూల పరిస్థితులను సృష్టిస్తుందని కూడా ఆయన అన్నారు.

చైనీస్ మార్కెట్లో పెట్టుబడిని ఎంచుకోవడం ప్రమాదం కాదు, కానీ మరియు అవకాశం అని లి చెపుతూ పాండమిక్ అనంతర పునరుద్ధరణ మరియు రియల్ ఎస్టేట్ మాంద్యంతో చైనా పట్టుబడుతోందన్నారు. కాగా బీజింగ్ విదేశీ పెట్టుబడులకు తెరతీసిన నాలుగు దశాబ్దాలలో మొదటిసారిగా దాని దీర్ఘకాలిక వృద్ధి అవకాశాల గురించి విదేశీ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

జీరో కోవిడ్ వ్యూహంతో విధ్వంసం

చైనాలోని షెంజెన్, తియాంజిన్ లాంటి పరిశ్రమలు ఎక్కువగా ఉండే నగరాల్లో కోవిడ్-19 వ్యాప్తి ఇప్పటికీ ఉందని అందువల్లే ఆహారం, పానీయాలు, రీటెయిల్, పర్యటకం లాంటి వాటిపై ప్రజలు పెద్దగా ఖర్చు పెట్టడం లేదు. దీంతో ఈ రంగాలు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. తయారీ రంగం విషయానికి వస్తే, చాలా పరిశ్రమల్లో మళ్లీ పనులు మొదలయ్యాయని నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ చెబుతోంది. మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ వ్యయం పెరగడంతో మళ్లీ తయారీ రంగం ఊపందుకుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రధాని మోడీ

● మళయాల హీరో సురేష్ గోపీ కుమార్తె వివాహానికి హాజరు
● గురువాయూర్ శ్రీకృష్ణ మందిరంలో జరిగిన వివాహ వేడుక



గురువాయుర్ : ప్రముఖ మలయాళ నటుడు, మాజీ ఎంపీ సురేశ్ గోపీ కుమార్తె భాగ్య సురేశ్ వివాహానికి హాజరయ్యారు ప్రధాని నరేంద్ర మోదీ. రెండు రోజుల కేరళ టూర్లో భాగంగా అక్కడ పర్యటిస్తున్న ఆయన బుధవారం ఉదయం త్రిస్సూర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయుర్ శ్రీకృష్ణ ఆలయంలో నిర్వహించిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లికి మలయాళ సినీ ఇండస్ట్రీకి చెందిన ఇతర ప్రముఖ తారలు కూడా హాజరయ్యారు. వేడుకలో మోహన్లాల్, ఖుష్బూ సుందర్, బీజూ మేనన్, పార్వతి, మమ్ముట్టి, జయరామ్, దిలీప్ సహా ఇతర నటీనటులు కూడా మెరిశారు. వీరందరితోనూ మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. అదే ముహూర్తంలో గుడిలో పెళ్లి చేసుకుంటున్న మరికొన్ని జంటలనూ మోదీ ఆశీర్వదించారు. ఇక ఆలయంలో ఉన్నంతసేపు ప్రధాని కేరళ సంప్రదాయ దుస్తులైన తెల్లని ధోతీ, శాలువాను ధరించి కనిపించారు. వీటిపైనే స్వామివారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత అక్కడే ఉన్న శ్రీరామస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు మోదీ. ఈ కార్యక్రమంలో కళాకారులు రామాయణంలోని ప్రధాన ఘట్టాలను ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం వీరందరినీ ప్రధాని సత్కరించారు.

## హైదరాబాద్‌లో ఆరాజెన్ విస్తరణ

● రూ.2000 కోట్ల పెట్టుబడులు.. 1500 కొత్త ఉద్యోగాలు
● దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ సీఈవో మణి కంటిపూడి భేటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులకు సిద్ధపడింది. రూ. 2,000 కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1,500 కొత్త ఉద్యోగాలను అందించేలా తమ ప్రాజెక్టులను విస్తరించనుంది. తెలంగాణలోని మల్లాపూర్లో ప్రస్తుతం ఉన్న సదుపాయాన్ని మరింత పెంచుకోవడానికి కొత్త పెట్టుబడులు పెడుతోంది. దీంతో ఆసియాలోనే ఔషధ పరిశ్రమకు హబ్ గా పేరొందిన హైదరాబాద్ స్థానం మరింత సుస్థిరమవనుంది. దావోస్లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సీఈవో మణి కంటిపూడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఫార్మా రంగంలో గ్లోబల్ లీడర్గా ఉన్న ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్లో భారీ పెట్టుబడి ప్రణాళికలను ఎంచుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కొత్త ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయని అన్నారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు సిద్ధించటంతో పాటు భవిష్యత్తుకు అవసరమైన శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. కొత్త ఆవిష్కరణలతో ఇక్కడున్న ప్రతిభా నైపుణ్యాలకు మరింత గుర్తింపు వస్తుందని సీఎం అన్నారు.

రాబోయే అయిదేండ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించటం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. హైదరాబాద్లో రూ. 2,000 కోట్ల పెట్టుబడులకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం రేవంతడ్డి నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోందన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్ గా మారనుంది. కొత్త డ్రగ్స్, డిజైన్లను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషదాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకుపైగా అనుభవముంది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది.

# అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా వివేక్ రామస్వామి

● తొలి ప్రైమరీ పోరులో విజయంతో మాజీ అధ్యక్షుడు ట్రంప్ వర్గం ఫుల్ జోష్
● పోటీ నుంచి వైదొలగి పూర్తి మద్దతు ప్రకటించిన వివేక్ ● న్యూ హాంప్‌షైర్‌లో ట్రంప్‌తో కలిసి ప్రచారం



అయోవా చరిత్రలో ట్రంప్ ఎన్నడూ లేనంత మెజారిటీని దక్కించుకున్నారు. ఇతర అభ్యర్థులు ఆయన దరిదాపుల్లో కూడా లేరు.

వాషింగ్టన్: అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలిగిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో వేదిక పంచుకున్నారు. ఆ సందర్భంగా వీపీ(ఉపాధ్యక్షుడు).. అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా కేకలు వేశారు. అయోవాలో తొలి ప్రైమరీ పోరులో విజయం సాధించిన ట్రంప్.. న్యూ హాంప్షైర్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆ ప్రచారం మొత్తం ఇద్దరు నేతలు ఒకరినొకరు ప్రశంసించుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. అధ్యక్ష రేసులో ఈ వ్యక్తికంటే మెరుగైన ఎంపిక ఇంకోటి లేదు. అందుకే తర్వాతి అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్నకు ఓటు వేయాలని మిమ్మల్ని కోరుతున్నాను అంటూ ప్రసంగించారు. దీనిపై ఆయనకు ట్రంప్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఆమోదం లభించడం గర్వంగా ఉంది. ఆయన మాతో కలిసి పనిచేస్తారు. చాలాకాలం పాటు మాతో కలిసి ముందుకుసాగుతారు అని వెల్లడించారు. అలాగే రామస్వామి ప్రచారం తీరును ప్రశంసించారు. ఈసందర్భంగా ఉపాధ్యక్షుడు అంటూ మద్దతుదారులు పలుమార్లు నినాదాలు చేస్తుంటే.. వారిద్దరూ చిరునవ్వులు చిందించారు. ఆయన తన ఉపాధ్యక్ష సహచరుడిగా ఉంటారని ట్రంప్ సూచనప్రాయంగా వెల్లడించారు.రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్ . తొలి ప్రైమరీ పోరులో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆ ఎన్నికల్లో ఆయనకు కేవలం 7.7 శాతం ఓట్లు వచ్చాయి. 51 శాతం ఓటింగ్తో

## కేఆర్ఎంబీ చేతికి నాగార్జున సాగర్ భద్రత

● సాగర్ ప్రాజెక్టు నిర్వహణపై జలశక్తిశాఖ సమీక్ష
● పాల్గొన్న రెండు రాష్ట్రాల అధికారులు



డిల్లీ: ఇటీవల జరిగిన ఘటనల దృష్ట్యా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణపై రెండు రాష్ట్రాల అధికారులతో బుధవారం కేంద్ర జల్శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సమీక్ష నిర్వహించారు. సాగర్ నిర్వహణ అంతా కేఆర్ఎంబీకి అప్పగించే విషయమై ప్రభుత్వాలతో చర్చించిన తర్వాతే నిర్ణయం చెబుతామని రెండు రాష్ట్రాల అధికారులు తెలిపారు. విద్యుత్ ప్రాజెక్టులు, అవుట్లెట్స్, సాంకేతిక పరిమితులపైనా నిర్ణయం తీసుకోవాలని అధికారులు కోరారు. ఏఏ అవుట్లెట్స్ ఎవరి పరిధిలో ఉండాలనేది తేలాల్సి ఉందన్నారు. సాంకేతిక అంశాలపై ఇద్దరు సీఈలు చర్చించి నిర్ణయానికి రావాలని జల్శక్తిశాఖ సూచించింది. దీనిపై నివేదిక వచ్చాకే తదుపరి భేటీ ఉంటుందని స్పష్టం చేసింది. సాగర్ భద్రత, కార్యకలాపాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్రం ఆదేశించినట్టు సమాచారం. సాగర్ వద్ద సీఆర్పీఎఫ్ పర్యవేక్షణ కొనసాగించాలని ఏపీ, తెలంగాణ అధికారులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు జల్శక్తిశాఖ అధికారులు తెలిపారు.




## తెలంగాణ గవర్నర్ ట్విట్టర్ హ్యాండిల్ హ్యాక్..!

● పాస్ వర్డ్ మార్చేసి సంబంధంలేని పోస్టులు పెడుతున్న దుండగులు ● ట్విట్టర్ నుంచి మెయిల్ రావడంతో వెలుగు చూసిన హ్యాకింగ్ ● సైబర్ పోలీసులకు రాజ్ భవన్ అధికారుల ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్విట్టర్ అకౌంట్ హ్యాక్‌కు గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్ ను హ్యాక్ చేసి పాస్ వర్డ్ మార్చేశారు. కంపెనీ నియమనిబంధనలు ఉల్లంఘించారంటూ ట్విట్టర్ కంపెనీ నుంచి గవర్నర్ కు ఓ మెయిల్ వచ్చింది. దీంతో గవర్నర్ తన ట్విట్టర్ అకౌంట్ ను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా.. పాస్ వర్డ్ తప్పంటూ జవాబు వచ్చింది. తన ట్విట్టర్ హ్యాండిల్ పోస్టులను పరిశీలించిన గవర్నర్.. అందులో తనకు సంబంధంలేని పోస్టులు పెట్టినట్లు గుర్తించారు. ఈ విషయంపై రాజ్ భవన్ సిబ్బందిని గవర్నర్ ఆరా తీసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రాజ్ భవన్ అసిస్టెంట్ కంప్ట్రోలర్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. గవర్నర్ ట్విట్టర్ అకౌంట్ ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేశారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఇటీవలి కాలంలో రాజకీయ నేతలు సహా పలువురు ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాలను దుండగులు హ్యాక్ చేస్తున్నారు. తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ ఫేస్ బుక్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైన విషయం తెలిసిందే. మంత్రి ఖాతాను తమ కంట్రోల్ లోకి తీసుకున్న సైబర్ నేరస్థులు.. అందులో టీడీపీ, డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు సంబంధించిన ప్రచార వీడియోలు పోస్టు చేశారు. అనుచరులు అలర్ట్ చేయడంతో స్పందించిన మంత్రి దామోదర.. తన ఫేస్ బుక్ ఖాతా హ్యాక్ కు గురైందని, అందులో పెట్టిన సందేశాలకు స్పందించవద్దని కార్యకర్తలు, నేతలకు సూచించారు. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ అకౌంట్లు కూడా హ్యాకింగ్‌కు గురయ్యాయి.

## తన సోషల్ మీడియా ఖాతాలు హ్యాకింగ్‌కు గురైనట్లు వెల్లడించిన కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తన సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ అయినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడించారు. ఎక్స్, ఇన్స్టాగ్రామ్ ఖాతాలు హ్యాక్ అయినట్లు తెలిపారు. ఈ సమయంలో అనుమానాస్పద కంటెంట్ వుంటే కనుక తాను పోస్ట్ చేసినట్లుగా భావించవద్దని కోరారు. సైబర్ నేరగాళ్లు మంగళవారం రాత్రి పది గంటల నుంచి ఉదయం పదకొండు గంటల వరకు పలుమార్లు హ్యాక్ చేసినట్లు పేర్కొన్నారు. ఇన్స్టాలో సంబంధం లేని వీడియోను సైబర్ నేరగాళ్లు పోస్ట్ చేసినట్లు తెలిపారు. దీనిని వెంటనే గుర్తించి... డీజీపీకి, సైబర్ సెక్యూరిటీ విభాగానికి ట్యాగ్ చేశానన్నారు. సోషల్ మీడియా ఖాతాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తన కార్యాలయ సిబ్బంది హ్యాకింగ్ జరిగినట్లుగా త్వరితగతిన గుర్తించిందని.. ఇందుకు వారిని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తాము సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

## తెలంగాణ, ఏపీలకు ఐపీఎస్‌ల కేటాయింపు

● తెలంగాణకు ఆరుగురు ఐపీఎస్‌ల కేటాయింపు
● ఏపీకి ముగ్గురు అధికారుల కేటాయింపు ● వీరంతా 2022 బ్యాచ్‌కు చెందిన అధికారులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారులను కేటాయిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు ఆరుగురు, ఏపీకి ముగ్గురు అధికారులను కేటాయించారు. వీరంతా 2022 బ్యాచ్ కు చెందినవారు. తెలంగాణకు కేటాయించిన ఐపీఎస్ అధికారుల్లో సాయి కిరణ్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయి, మంధారే సోహం సునీల్, ఆయేషా ఫాతిమా, మనన్ భట్ ఉన్నారు. ఏపీకి కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో పర్యటించినప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. తెలంగాణకు అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని ఈ సందర్భంగా అమిత్ షాను రేవంత్ కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని తన లేఖలో కోరారు. సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఈ రంగంపై 20వేల మంది కార్మికులు ఆధారపడ్డారని.. వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 33వేల మరమగ్గాలు ఉన్నాయని... కానీ ఉత్పత్తి వ్యయం పెరగడం, పాలిస్టర్ బట్టకు గిట్టుబాటు ధర రాకపోవడం, సరైన మార్కెట్ లేకపోవడంతో సిరిసిల్లలో సాంచాలను బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు గత బీఆర్ఎస్తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆరోపించారు.గత ఏడేళ్లుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రభుత్వ ఆర్డర్లపై ఆధారపడి మనుగడ సాగిస్తోందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు బతుకమ్మ చీరలకు సంబంధించి రూ.220 కోట్ల మేర బకాయి పడిందన్నారు. ఈ బకాయిలు రాకపోవడంతో ఇక్కడి వస్త్ర పరిశ్రమ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. బకాయిలు చెల్లిస్తామని కేటీఆర్ గతంలో పలుమార్లు హామీ ఇచ్చినా నెరవేరలేదని... ఎన్నికల సమయంలో కోడ్ను సాకుగా చూపారని మండిపడ్డారు. కార్మికులు, పరిశ్రమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి బకాయిలు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సిరిసిల్ల కార్మికులు ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడినందున వారికి అలాంటి అవకాశం ఇచ్చి ఆదుకోవాలన్నారు.సిరిసిల్ల కార్మికులను ఓనర్లుగా మార్చేందుకు ఎనిమిదేళ్ల క్రితం కేటీఆర్ వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకువచ్చారని... కానీ దానిని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కార్మికుల సంక్షేమం దృష్ట్యా మీరు ఆ నిధులు కేటాయించి వర్కర్లను ఓనర్లుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డిని కోరారు. ఇక్కడి మరమగ్గాలను ఆధునికీకరించాల్సిన అవశ్యత ఉందని అన్నారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు.



# దేవుడిపై అందరికీ భక్తి ఉంటుంది.. మేము కూడా అయోధ్యకు వెళతాం: వీహెచ్

● రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదని వ్యాఖ్య

● మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలమని విమర్శ

హైదరాబాద్, రాముడిని రాజకీయాల్లోకి లాగి ఓట్లను రాబట్టుకోవాలని బీజేపీ యత్నిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. అయోధ్య రామ మందిరానికి కాంగ్రెస్ వ్యతిరేకమని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదని చెప్పారు. మోదీ పిలిచినప్పుడే అయోధ్యకు వెళ్లాలా? అని ప్రశ్నించారు. దేవుడిపై అందరికీ భక్తి ఉంటుందని... తాము కూడా వీలైనప్పుడల్లా అయోధ్య రాముడిని దర్శించుకుంటామని తెలిపారు. 25 కోట్ల మంది పేదల జీవితాలను కాంగ్రెస్ అతలాకుతలం చేసిందని మోదీ చెప్పడం విడ్డూరంగా ఉందని వీహెచ్ అన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నోట్ల రద్దు తర్వాత చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని అన్నారు. మద్దతు ధర పెంచాలనే రైతుల డిమాండ్ ను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను వీహెచ్ కలిసి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఈరోజు తమ్మినేనిని పరామర్శించారు.

# నాలుగో జాబితాపై కసరత్తు

● 25 నుంచి సీఎం జగన్ రాష్ట్ర పర్యటన ● వైసిపి మరో జాబితా లిస్టులో సినీ ప్రముఖులకు సీట్లు

● గెలుపే లక్ష్యంగా వైఎస్సార్సీపీ మార్పులు చేర్పులు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్సీపీ మార్పులు చేర్పులు చేస్తోంది. సామాజిక సమీకరణాలతో పాటు సిట్టింగ్ల గెలుపోటములు ఇతర పరిస్థితుల్ని బేరీజు వేసుకుని ఇన్చార్జిలను ప్రకటిస్తూ వస్తోంది. ఈ క్రమంలో నాలుగో జాబితా ప్రకటనపై ఆసక్తి నెలకొంది. సంక్రాంతి పండుగ కారణంతో మూడు రోజులపాటు అభ్యర్థుల మార్పులు-చేర్పుల కసరత్తుకి బ్రేక్ పడింది. తిరిగి ఇవాళ మళ్లీ ఆ చర్చలు కొనసాగనున్నాయి. వాస్తవానికి నాలుగో జాబితా పండుగ ముందే విడుదల కావాల్సి ఉంది. ఐదారు స్థానాలకు మార్పుల విషయంలో స్పష్టత వచ్చినప్పటికీ ఆ నిర్ణయాన్ని వాయిదా వేసింది. దీంతో నేడో రేపో ఆ జాబితా వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక సీట్ల మార్పుల విషయంలో పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పూర్తి స్పష్టతతో ఉన్నారు. మొత్తం 175కు 175 సీట్లు మనం గెలవాలి. ఆ ప్రయత్నం చేద్దాం. ఆ మేరకు ఎక్కడైనా అభ్యర్థి బలహీనంగా ఉంటే, పార్టీ బలంగా ఉండడం కోసం మార్పులు, చేర్పులు అవసరమవుతాయి. అందుకు మీరంతా సహకరించండి. రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు ఇస్తాం అని చెబుతూ వస్తున్నారు. అందుకు తగ్గట్లే క్షేత్రస్థాయిలో సర్వేల ఆధారంగా మార్పులతో ఇప్పటికే మూడు జాబితాలు విడుదల చేశారు. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు కలిపి ఇప్పటిదాకా 59 స్థానాలకు ఇన్చార్జిలను మార్చింది వైఎస్సార్సీపీ. తొలి జాబితాలో 11 స్థానాలకు, రెండో జాబితాలో 27 స్థానాలకు.. ఇక మూడో జాబితాలో 21 స్థానాలకు ఇన్చార్జిలకు మార్చేసింది. పలుచోట్ల సిట్టింగ్ల స్థానాల్ని మార్చగా, సామాజిక న్యాయం పాటిస్తూ కొత్త వాళ్లకు అవకాశం కల్పించింది. అలాగే యువరక్తాన్ని ప్రోత్సహించే క్రమంలో వారసులకు సైతం జాబితాల్లో చోటు కల్పించింది.

25 నుంచి రాష్ట్ర పర్యటన : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కీలక సమావేశాల నిర్వహణకు అధికార వైఎస్సార్సీపీ సిద్ధమైంది. ఇందుకోసం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర పర్యటనకు సిద్ధమయ్యారు. మొదటగా సీఎం జగన్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటిస్తారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ రీజనల్ క్యాడర్ సమావేశాలు మొదలు కానుండగా తొలి సమావేశానికి విశాఖ భీమిలి వేదిక కానుంది. పార్టీ కేడర్ను ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఈ భేటీలు జరపనుంది వైఎస్సార్సీపీ. కేడర్కు ఈ భేటీలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో నాలుగు నుంచి ఆరు జిల్లాలకు కలిపి ఒకే కేడర్ సమావేశంగా నిర్వహించనున్నట్లు పార్టీ తెలిపింది.

వైసిపి మరో జాబితా లిస్టులో సినీ ప్రముఖులకు సీట్లు : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కసరత్తు సీఎం జగన్ వేగవంతం చేసారు. ఇప్పటికే మూడు జాబితాలు విడుదల చేసిన వైసీపీ నాలుగో లిస్టు విడుదలకు సిద్ధమైంది. ఇప్పటి వరకు 59 నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ ల ను మార్పు చేసారు. మరో 14 మందితో ఈ సారి లిస్టు విడుదల అవుతుందని చెబుతున్నారు. ఇందులో టీడీపీ నుంచి వచ్చిన నేతలు, సినీ ప్రముఖులు ఉండనున్నట్లు సమాచారం. ప్రధానంగా ఎంపీ అభ్యర్ధులనే ఈ సారి ఖరారు చేసే అవకాశం ఉంది.

మరో జాబితా సిద్ధం : ముఖ్యమంత్రి జగన్ గెలుపే ప్రామాణికంగా అభ్యర్ధులను ఖరారు చేస్తున్నారు. ఇప్పటి వరకు 59 మందితో మూడు లిస్టులను వరుసగా విడుదల చేసారు. నాలుగో జాబితాలో 14 మంది వరకు ఉంటారని తెలుస్తోంది. ఎంపీ అభ్యర్ధుల ఎంపిక పైన కసరత్తు తుది దశకు చేరింది. ఇప్పటికే పలువురు ఎంపీలను ఎమ్మెల్యేలుగా, కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగానూ ఖరారు చేసారు. ఇప్పుడు చేస్తున్న కసరత్తులో కొత్త అభ్యర్ధులకు అవకాశం ఇస్తారని చెబుతున్నారు. సిట్టింగ్ ఎంపీల్లో కొందరి మార్పు ఖాయంగా కనిపిస్తోంది. నర్సరావు పేట సిట్టింగ్ ఎంపీ లావు శ్రీక్రిష్ణ దేవరాయులు కు గుంటూరు సీటు ఇవ్వాలని సీఎం జగన్ ఆలోచన. దీని పైన ఇంకా తుది నిర్ణయం జరగలేదు. నర్సరావుపేట పార్లమెంటరీ పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు బీసీలకు అవకాశం లేకపోవటంతో ఎంపీగా బీసీలకు ఇవ్వాలనేది సీఎం జగన్ ఆలోచన.

ఎవరి సీటు ఎక్కడ : ఎంపీ లావు శ్రీక్రిష్ణ దేవరాయులు అంగీకరిస్తే ఆయన్ను గుంటూరు ఎంపీగా బరిలోకి దింపనున్నారు. నర్సరావు పేట స్థానంలో ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు బీదా మస్తానరావుకు ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. విజయనగరం - మజ్జిశ్రీనివాస రావు, అనకాపల్లి - పీలా రమాకుమారి, కాకినాడ- చెలమలశెట్టి సునీల్, బాపట్ల- నందిగం సురేష్, నర్సాపురం - గోకరాజు రంగరాజు పేర్లు దాదావు ఖాయంగా కనిపస్తున్నాయి. మచిలీపట్నం నుంచి వంగవీటి రాధా, మాజీ ఎంపీ కుమార్తె పేరు రేసులో ఉన్నాయి. ఒంగోలు నుంచి చెవిరెడ్డి భాస్కర రెడ్డి లేదా మద్దిశెట్టి వేణుగోపాల్ లో ఒకరికి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. రాజమండ్ర నుంచి శెట్టి బలిజ వర్గానికి చెందిన డాక్టర్ పద్మలత లేదా సినీ డైరెక్టర్ వీవీ వినాయక్ లో ఒకరికి ఛాన్స్ దక్కే పరిస్థితి కనిపిస్తోంది.

తుది కసరత్తు : అమలాపురం నుంచి రాపాక వర ప్రసాద్, టీడీపీ సీనియర్ నేత గొల్లపల్లి సూర్యరావు ల్లో ఒకరిని బరిలోకి దించే అవకాశం ఉంది. నెల్లూరు నుంచి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు ఖాయమైంది. నంద్యాల నుంచి సినీ నటుడు ఆలీకి ఖాయమని చెబుతున్నారు. అదే సమయంలో గుంటూరు నుంచి ఆలీ పేరు పరిశీలనలో ఉంది. ఈ రోజు లేదా రేపు మొత్తం ఎంపీ అభ్యర్ధుల పేర్లు ఫైనల్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా తెలుస్తోంది. ప్రకాశం జిల్లాలో మార్పుల పైన కసరత్తు కొనసాగుతోంది. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేనికి సీటు ఖరారైనట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా అభ్యర్ధుల జాబితా ఖరారు చేసి ఇక ప్రజల్లోనే ఉండాలని సీఎం జగన్ నిర్ణయించారు.

## నారా లోకేశ్‌ను కలిసిన విజయవాడ వైసీపీ అధ్యక్షుడు భవకుమార్



ఏపీలో ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వలసలు, చేరికలు ఊపందుకున్నాయి. తాజాగా, విజయవాడ వైసీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను కలిశారు. ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి వచ్చిన ఆయన లోకేశ్ తో భేటీ అయ్యారు. భవకుమార్ వెంట కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్ కూడా ఉన్నారు. భవకుమార్ నేడు నారా లోకేశ్ ను కలవకముందే వంగవీటి రాధా, కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్ లతో చర్చించారు. భవకుమార్ గత ఎన్నికల్లో విజయవాడ ఈస్ట్ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే గద్దె రామ్మోహన్ చేతిలో ఓటమిపాలయ్యారు. భవకుమార్ త్వరలోనే తన అనుచర గణంతో టీడీపీలో చేరనున్నట్టు తెలుస్తోంది.

# వైసీపీకి మరో షాక్..

## కాంగ్రెస్‌లో చేరుతున్న వైఎస్ సునీత



ఏపీ రాజకీయాల్లో మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకోబోతోంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కూతురు వైఎస్ సునీత ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆమె చేరబోతున్నారు. తన సోదరి వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలిగా నియమితులు కావడంతో సునీత కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి శాసనసభకు లేదంటే కడప నుంచి లోక్ సభకు పోటీ చేయాలని సునీత భావిస్తున్నట్టు సమాచారం. వైఎస్ వివేకా హత్యకు సంబంధించిన కోర్టు కేసుల్లో సునీత ఇంప్లీడ్ అయ్యారు. తన తండ్రిని చంపిన వారికి కఠిన శిక్షలు పడాలని ఆమె న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు. వైసీపీ టార్గెట్ గా ఆమె కాంగ్రెస్ లో చేరుతున్నారు.

# ఎంపీ బెల్లాన దారెటు..?

● విజయనగరంలో మజ్జి శ్రీనివాసరావు వెసర్స్ చంద్రశేఖర్.. ● బెల్లానకి అధిష్టానం ఏమని సంకేతాలు పంపింది..? ● ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారు..? ● ఎమ్మెల్సీని చేస్తారా? ఎచ్చెర్ల అసెంబ్లీ టికెట్ ఇస్తారా..?



విజయనగరం : అభ్యర్థుల మార్పులు చేర్పులతో ఇప్పటివరకు మూడు జాబితాలను విడుదల చేసిన వైసీపీ.. నాలుగో జాబితా మీద ఇంకా తర్జన భర్జనలు పడుతోంది. అన్ని లెక్కలను, సర్వేలనూ ముందేసుకొని ఎవర్ని ఉంచాలో? ఎవర్ని పక్కనపెట్టాలో? అన్నదానిపై కసరత్తు చేస్తోంది. దానికి సంబంధించి సదరు సిట్టింగుల అభిప్రాయాలు తీసుకుంటోంది. ఇప్పుడు ఫోర్త్ లిస్టు సంబంధించి విజయనగరం జిల్లా నుండి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసలు బెల్లానకి అధిష్టానం ఏమని సంకేతాలు పంపింది..? దానిపై సదరు ఎంపీ ఏ అభిప్రాయంతో ఉన్నారు?విజయనగరం వైసీపీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్.. గతంలో విజయనగరం జడ్పీ ఛైర్మన్ గా పని చేసిన ఆయన 2019 ఎన్నికల్లో వైసీపీ ఎంపీగా విజయం సాధించారు. అది కూడా టీడీపీ కీలక నేత పూసపాటి అశోక్ గజపతిరాజుపై ఎవరూ ఊహించని రీతిలో వైసీపీ వేవ్ లో విజయబావుటా ఎగరేశారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఎంపీ టికెట్ ఇవ్వడానికి వైసీపీ అధిష్టానం నో చెప్పిదంట.. ఆయన స్థానంలో ఇప్పటికే విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, జడ్పీ ఛైర్మన్, బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరవు పేరు కన్ఫర్మ్ అయిందంటున్నారు. దాంతో బెల్లాన పొలిటికల్ ఫ్యూచర్పై జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చే జరుగుతోంది.మరి బెల్లానకి ఎంపీ టిక్కెట్ దక్కకపోతే ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారు..? ఎమ్మెల్సీని చేస్తారా? ఎచ్చెర్ల అసెంబ్లీ టికెట్ ఇస్తారా..? లేకపోతే చీపురుపల్లి నుంచి పోటీ చేయిస్తారా..? విజయనగరం జిల్లాలో ఎక్కడ చూసినా ఇదే చర్చ.. ఎవరిని కదిపినా ఇదే మాట్లాడుతున్నారు. అయితే బెల్లాన మాత్రం మౌనవ్రతం పాటిస్తూ.. తన రాజకీయభవితవ్యంపై సన్నిహితుల దగ్గర కూడా ఏమీ మాట్లాడటం లేదంట. దాంతోఎవరికి వారు తలలు పట్టుకుంటున్నారు. బెల్లాన సంగతేంటి , ఇంక రాజకీయ జీవితం ముగిసినట్లేనా అని చర్చించుకుంటున్నారు. వైసీపీ అభ్యర్థుల జాబితా విడుదల చేసినప్పుడల్లా బెల్లాన ప్రస్తావన ఏమైనా ఉందా అని వెతుక్కుంటున్నారు.

ముఖ్యంగా బెల్లాన కి ఎంపీ కాకపోతే ఎచ్చెర్ల అసెంబ్లీ టికెట్ ప్రకటిస్తారన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆయనకు ఆ నియోజకవర్గంలో బంధుగణం ఎక్కువగా ఉండడం.. గతంలో కొందరు అనుయాయులు దగ్గర వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేస్తానని లీకులు ఇవ్వడం కూడా ప్రధానంగా ఆ వాదనను తెరమీదకి తెచ్చింది. తీరా చూస్తే ఈ స్థానం నుండి విజయనగరం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీను కూడా టిక్కెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఆ విషయాన్ని అధిష్టానం కూడా పరిగణనలోకి తీసుకుందని.. ఇప్పటికే ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్కుమార్, మజ్జి శ్రీనివాసరావులతో మాట్లాడిందన్న టాక్ నడిచింది. అయితే స్థానికులకే తప్ప బయటి వాళ్ళకి టికెట్ ఇస్తే ఓటమి తప్పదని అక్కడి వారు సంకేతాలు ఇవ్వడం.. పార్టీ సర్వేల్లో కూడా అదే తేలడంతో ఆ చర్చకి ఫుల్ స్టాప్ పడింది. దీంతో ఎచ్చెర్ల పొలిటికల్ స్క్రీన్పై బెల్లాన, మజ్జి పేర్లు మాయమయ్యాయి.మరోవైపు ఎంపీ అభ్యర్థి మార్పు అన్న ప్రచారంతో.. ఈ సారి మజ్జి శ్రీను పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. దాదావు ఆయనే వైసీపీ కొత్త అభ్యర్థన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత ఎన్నికల్లో ఎంపి స్థానంపై కన్నేసినప్పటికీ.. అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అది దక్కలేదు. ఈసారి మాత్రం అధిస్తానం ఆయన వైపే మొగ్గు చూపుతోందని.. బెల్లానకి టిక్కెట్ దక్కదని పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే మజ్జి శ్రీనివాసరావుని ఎంపి గా పోటీ చేయిస్తే.. జడ్పీ ఛైర్మన్ పదవిని మళ్ళీ బెల్లానకి కేటాయించే అవకాశాలు ఉన్నాయన్న టాక్ కూడా నడిచింది. బెల్లాన తన కొడుక్కి ఆ పదవి ఇవ్వాలని కోరారని. దానికి అధిష్టానం అంగీకరించలేదని అంటున్నారు.అంతేకాదు చీపురుపల్లి టిక్కెట్ ఇవ్వాలని, గతంలో 2014 లో వైసీపీ కి అభ్యర్థి లేకపోతే తానే పోటీ చేశానని బెల్లాన పార్టీ పెద్దలని అడిగారంటున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బొత్సకి తనకి 5 వేల ఓట్లు మాత్రమే డిఫరెన్స్ వచ్చిందని.. కాబట్టి మరొక అవకాశం ఇవ్వాలని అడుగుతున్నట్లు జోరుగా కథనాలు వినిపిస్తున్నాయి. మరికొందరైతే ఆయనకి స్పష్టమైన హామీ ఇవ్వకపోతే టీడీపీలోకి జంప్ అయ్యి చీపురుపల్లి టిక్కెట్ అడిగే అవకాశాలు లేకపోలేదంటున్నారు. మొత్తమ్మీద జిల్లా మొత్తం బెల్లాన హాట్ టాపిక్ గా మారిపోయారు. ఈ ప్రచారాలను, ఊహాగానాలను పక్కన పెడితే అధిష్టానం స్పష్టమయిన హామీ ఇవ్వకపోతే బెల్లాన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ప్రతి సంవత్సరం లాగే మేడారం జాతరకు కేంద్రం నిధులివ్వాలి

● తెలంగాణ మంత్రి సీతక్క

● మేడారంకు జాతీయ హెూదా ఇవ్వాలన్న సీతక్క

● కిషన్ రెడ్డి ఇందుకోసం కృషి చేయాలని విజ్ఞప్తి

● మేడారంలో శాశ్వత నివాసాలు నిర్మించనున్నట్లు వెల్లడి



హైదరాబాద్, ప్రతి సంవత్సరం మేడారం జాతరకు నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఈసారి కూడా ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. బుధవారం మేడారం జాతర ఏర్పాట్లు, నిర్వహణపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. అనంతరం వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... కేంద్రం మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలని... అందుకోసం తెలంగాణ తరవున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని కోరారు. ఆసియా ఖండంలో అతి పెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ అన్నారు.

వరదల కారణంగా క్రితంసారి మేడారం జాతర ఛిన్నాభిన్నమైందని... ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరకు ఇప్పటికే రూ. 75 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. జాతర విజయవంతం కోసం శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందుకే ఇక్కడ శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. భక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అంచనాల ఆధారంగా రూ. 75 కోట్లు, మరో రూ. 30 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. శాశ్వత భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తామన్నారు. ఈ ఏడాది జాతర కోసం తాత్కాలిక నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామన్నారు.

మేడారం జాతరలో నిర్మాణాల కోసం రూ. 200 కోట్లు కేటాయిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. తాము మాత్రం జాతర ఏర్పాట్ల కోసం కావాల్సిన నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జాతరకు 60 రోజుల ముందే తమ ప్రభుత్వం ఏర్పడిందని... అయినా పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులను ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. జాతర పనులు, నిర్వహణలో రాజీపడేది లేదని తేల్చి చెప్పారు. తామిద్దరం మహిళా మంత్రులం తమ ఇలవేల్పుగా సమ్మక్క సారక్క తల్లులను కొలుస్తామని... అధికారులు సహకరించాలని కోరారు.

## పోలీస్ వ్యవస్థని జగన్ భ్రష్టు పట్టించారు



చంద్రబాబు హయాంలో అభివృద్ధికి చిరునామాగా ఉన్న ఏపీని సీఎం జగన్ సర్వనాశం చేశారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. వ్యవసాయరంగం నిర్వీర్యమయిందని... పంటలు నష్టపోయి రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను జగన్ ఏనాడూ పరామర్శించలేదని దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థని భ్రష్టు పట్టించారని, పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెడ్డ పేరు తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంపై జగన్ కు నమ్మకం లేదని... రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం ఏ మాత్రం పట్టని వ్యక్తి జగన్ అని యరపతినేని విమర్శించారు. తనపై సాక్షి తప్పుడు వార్తలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ను ఇంటికి పంపించేందుకు ఐదు కోట్ల మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించబోతోందని చెప్పారు.

## టీడీపీ, జనసేన నేతలతో రఘురామకృష్ణరాజు ఆత్మీయ సమ్మేళనం..

# షర్మిలపై ఆసక్తికర వ్యాఖ్యలు!

### టీడీపీ - జనసేన కూటమికి 135 నుంచి 155 వరకు సీట్లు వస్తాయని జోస్యం

వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సంక్రాంతి వేడుకల కోసం తన సొంత నియోజకవర్గానికి వెళ్లిన సంగతి తెలిసిందే. భీమవరం మండలం రాయలం గ్రామంలో టీడీపీ, జనసేన నేతలతో రఘురాజు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాలుగేళ్ల తర్వాత సొంత నియోజకవర్గంలో పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు.

పార్లమెంటు సమావేశాల అనంతరం తాను నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని రఘురాజు చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని... వైసీపీని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి 135 నుంచి 155 సీట్లను కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు షర్మిల ఎఫెక్ట్ వైసీపీపై ఉంటుందని... వైసీపీ ఓట్లు 5 నుంచి 7 శాతం వరకు చీలిపోతాయని అన్నారు.

17ఏ పై సుప్రీంకోర్టు తీర్పును సాక్షి పత్రికలో వక్రీకరిస్తూ రాశారని విమర్శించారు.

కొత్త ప్రభుత్వంలోనే దీనిపై విచారణ జరుగుతుందని చెప్పారు.

# అనేక దేశాల నుండి అయోధ్యకు చేరుకుంటున్న బహుమతులు




హైదరాబాద్, మేజర్న్యూస్: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి కొద్దిరోజుల సమయం ఉండటంతో, ప్రపంచవ్యాప్తంగా బహుమతులు పవిత్ర నగరానికి చేరుకోవడం ప్రారంభించాయి. దీనితో పాటు, ఇతర దేశాలు కూడా తమ హిందూ డయాస్పోరా ఈ ప్రారంభోత్సవాన్ని జరుపుకునేలా చర్యలు తీసుకుంటున్నాయి, జనవరి 22వ తేదీని కేవలం భారతీయ వేడుకగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునేలా చేసింది. ఇండిక్ ఆలోచన, సాంస్కృతిక గొప్పతనం అనేది దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలను ఒకచోట చేర్చే నేపథ్య ప్రాంతం. నేపాల్, శ్రీలంక, థాయ్లాండ్ వంటి దేశాలు అయోధ్యకు ముఖ్యమైన బహుమతులను పంపడం, ఈ ప్రాంతంలో భాగస్వామ్య గుర్తింపును ప్రదర్శించడం వంటివి మనం చూడడానికి ఇది కూడా ప్రధాన కారణం. నేపాల్లోని జనక్పూర్లోని సీత జన్మస్థలం నుండి లార్డ్ రాముని కోసం ఉద్దేశించిన 3,000 కంటే ఎక్కువ బహుమతులు విజయవంతంగా అయోధ్యకు చేరుకున్నాయి. వెండి బూట్లు, ఆభరణాలు, దుస్తులు వంటి వస్తువులతో కూడిన ఈ విభిన్నమైన సమర్పణలు గత వారం నేపాల్లోని జనక్పూర్ ధామ్ రామజానకి ఆలయం నుండి అయోధ్యకు సుమారు 30 వాహనాల కాన్వాయ్లో రవాణా చేయబడ్డాయి. అదనంగా, అయోధ్య అశోక్ వాటికా నుండి ఒక ప్రత్యేకమైన బహుమతిని కలిగి ఉన్న శ్రీలంక నుండి ప్రతినిధి బృందాన్ని కూడా అందుకుంది. రామాయణ ఇతిహాసంలో ప్రస్తావించబడిన పురాణ గార్డెన్ అశోక్ వాటికా నుండి ఒక రాయిని ప్రతినిధులు సమర్పించారు, ఇక్కడ సీతను రావణుడు బందీగా ఉంచాడు. భారతదేశంతో చారిత్రక సాంస్కృతిక అనుబంధానికి ప్రసిద్ధి చెందిన థాయ్లాండ్, అయోధ్యలో జరిగే పవిత్రోత్సవం కోసం అయుతయ నుండి ప్రత్యేక మట్టిని కూడా పంపుతుంది. అటువంటి సంజ్ఞ భారతదేశం మరియు థాయ్‌లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక సంబంధాలను పునరుద్ఘాటిస్తుందని వరల్డ్ హిందూ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గ్లోబల్ ఛైర్మన్ స్వామి విజ్ఞానానంద పేర్కొన్నారు.నిజంగా ఈ వేడుకను విశ్వవ్యాప్తం చేసే విషయం ఏమిటంటే, ఆలయంలో రామ్లాలా జలాభిషేకం కోసం, దక్షిణ కొరియా, చైనా, కజకస్తాన్, ఇరాన్, సురినామ్, కెనడా, రష్యాతో సహా 156 దేశాల నుండి పవిత్ర జలం పంపబడుతోంది. అందువల్ల, భారతదేశం యొక్క శ్రీరాముని వేడుక సరిహద్దులను దాటి, ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువస్తుందని స్పష్టంగా తెలుస్తుంది.

# హనుమాన్ కన్నుల పండుగలా వుంది: బాలకృష్ణ

హను- మాన్ చిత్రం కన్నుల పండగలా వుంది. అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారు అన్నారు నటసింహ నందమూరి బాలకృష్ణ. యంగ్ హీరో తేజ సజ్జా కథానాయకుడిగా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకొని ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. తాజాగా హనుమన్ చిత్రాన్ని వీక్షించారు నందమూరి బాలకృష్ణ. అనంతరం చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. హనుమాన్‌లో అద్భుతమైన కంటెంట్ వుంది. ఇప్పుడున్న టెక్నిక్‌ని బ్రహ్మాండంగా వాడుకొని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారు. హను-మాన్ కన్నుల పండగలా వుంది. శ్రీరాముడు, ఆంజనేయస్వామి వారు ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించారు. సినిమా మేకింగ్ లో చాలా ప్యాషన్ కనిపించింది. చిత్ర నిర్మాతని కూడా కెప్టెన్ అఫ్ ది షిఫ్ అనాలి. సినిమా తీయడానికి రెండున్నరేళ్ళు పట్టిందదంటే మామూలు విషయం కాదు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలి. అన్ని క్రాఫ్ట్సఅద్భుతమైన పనితీరు కనపరిచాయి. డైరెక్షన్, ఫోటోగ్రఫీ, వీఎఫ్ఎక్స్, మ్యూజిక్, నటీనటులు.. ఇలా అందరూ ఎక్స్ ట్రార్డినరీ గా పెర్ఫార్మ్ చేశారు. అన్నీ వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చేశారు. హనుమాన్ టీం అందరికీ అభినందనలు. హనుమాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు.



# వాఘా బోర్డర్‌లో వందేమాతరం లాంచ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎయిర్ ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం' అమృతసర్లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసిన మొట్టమొదటి పాటగా చరిత్ర సృష్టించింది. ఫస్ట్ స్ట్రైక్ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తరువాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్ తేజ్, మానుషి చిల్లార్తో సహా మొత్తం టీమ్ సమక్షంలో లాంచ్ చేశారు

టైటిల్ సూచించినట్లుగా వందేమాతరం దేశ స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం. వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు చూపే ఈ పాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి.

ఈ పాట గొప్ప ఉత్తేజాన్ని కలిగిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కలిగిస్తుంది. ఈ చిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్ తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్గా, అద్భుతంగా కనిపించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ యుద్ధంలో ఉన్న తన బాయ్ ఫ్రెండ్ (వరుణ్ తేజ్) గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్గా కనిపించింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపింది. మిక్కీ జె. మేయర్ సంగీతం అందించిన ఈ పాటను తెలుగు లో అనురాగ్ కులకర్ణి, హిందీలో సుఖ్వీందర్ సింగ్ చక్కగా పాడారు. అద్భుతమైన కంపోజిషన్, దేశభక్తి పంక్తులు, మంత్రముగ్ధులను చేసే వోకల్స్, కట్టిపడేసి విజువల్స్ తో వందేమాతరం పాట బ్లాక్ బస్టర్ నంబర్ అవుతుంది.

# ఘనంగా ప్రారంభమైన సస్పెన్స్ థ్రిల్లర్ ఫియర్



హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న ఫియర్ మూవీ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంఛ్ అయ్యింది. ఈ సినిమాను దత్తా త్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాతరెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తు న్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభో త్సవ పూజా కార్యక్రమంలో నటులు మురళీ మోహన్ పాల్గొని స్క్రిప్ట్ అందిం చగా...డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకు మాను, హీరో సోహైల్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ వేదిక మాట్లా డుతూ - ఫియర్ మూవీ షూటింగ్ కోసం ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఉంటాయి. నా క్యారెక్టర్ మల్టీ డైమెన్షన్స్ తో ఉంటుంది. నేను తెలుగులో కాంచన, రూలర్ సినిమాల్లో నటించాను. ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేశారు. ఈ కథ నాకు చెప్పినప్పుడు బాగా ఇంప్రెస్ అయ్యాను. స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. దత్తాత్రేయ మీడియా సంస్థలో పనిచేయడం హ్యాపీగా ఉంది. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియ న్స్‌తో ఫియర్ మూవీ చేస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం అని చెప్పింది. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ - హరిత నా వైఫ్. మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్ చేసింది. ఆ మూవీకి చాలా క్రాఫ్ట్స్ సూపర్ విజన్ చేసేది. ప్రతి పనిలో డెడికేటెడ్ గా ఉంటుంది. ఆమె డైరెక్షన్ కూడా పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేయగలదు అని నమ్మకం ఉంది. ఫియర్ స్క్రిప్ట్ ను చాలా బాగా రాసుకుంది. ఆ స్క్రిప్ట్ ను యాక్సెప్ట్ చేసి హరితకు సపోర్ట్ చేస్తున్న వేదిక గారికి థ్యాంక్స్. ఆమె ఛాలెంజింగ్ క్యారెక్టర్ లో కనిపించబోతోంది.లో కనిపించబోతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ జరువుకుంటోంది. వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా నుండి.. సం క్రాంతి ఫెస్టివల్‌ను వురస్కరించుకుని.. శుభాకాంక్షలు తెలువుతూ తాజాగా మేకర్స్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు.

# వేసవిలో విడుదలకు సిద్ధమవుతున్న పతంగ్



హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న ఫియర్ మూవీ ఇవాళ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించ నున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో నటులు మురళీ మోహన్ పాల్గొని స్క్రిప్ట్ అందించగా.. డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ వేదిక మాట్లాడుతూ ఫియర్ మూవీ షూటింగ్ కోసం ఎగ్జైటింగ్‌గా ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఉంటాయి. నా క్యారెక్టర్ మల్టీ డైమెన్షన్స్ తో ఉంటుంది. నేను తెలుగులో కాంచన, రూలర్ సినిమాల్లో నటించాను. ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేశారు. ఈ కథ నాకు చెప్పినప్పుడు బాగా ఇంప్రెస్ అయ్యాను. స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. దత్తాత్రేయ మీడియా సంస్థలో పనిచేయడం హ్యాపీగా ఉంది. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్ తో ఫియర్ మూవీ చేస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం అని చెప్పింది. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ - హరిత నా వైఫ్. మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్ చేసింది. ఆ మూవీకి చాలా క్రాఫ్ట్స్ సూపర్ విజన్ చేసేది. ప్రతి పనిలో డెడికేటెడ్ గా ఉంటుంది. ఆమె డైరెక్షన్ కూడా పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేయగలదు అని నమ్మకం ఉంది. ఫియర్ స్క్రిప్ట్ ను చాలా బాగా రాసుకుంది. ఆ స్క్రిప్ట్ ను యాక్సెప్ట్ చేసి హరితకు సపోర్ట్ చేస్తున్న వేదిక గారికి థ్యాంక్స్. ఆమె ఛాలెంజింగ్ క్యారెక్టర్ లో కనిపించబోతోంది.

# కెప్టెన్ మిల్లర్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జనవరి 25న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీ ప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. సంక్రాంతికి జనవరి 12న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది. ఇదిలావుండగా ఇప్పుడు తెలుగు ట్రైలర్ విడుదలైంది. కింగ్ నాగార్జున, విక్టరీ వెంకటేష్ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ధనుష్ను టైటిల్ రోల్‌లో కెప్టెన్ మిల్లర్‌గా పరిచయం చేస్తూ, బ్రిటిష్ పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకువెళుతుంది ట్రైలర్. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవడానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కనిపించారు. అతన్ని బ్రిటీష్ వారు డకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష్ యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి వుందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది. ధనుష్ డిఫరెంట్ అవతార్స్‌లో కనిపించారు. అద్భుతమైన నటనను కనపరిచి సినిమాను తన భుజాలపై నడిపారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, సందీప్ కిషన్, డాక్టర్ శివ రాజ్ కుమార్ కూడా ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. అరుణ్ మాథేశ్వరన్ కథను ఆసక్తికరంగా మలిచారు. ధనుష్‌ను మునుపెన్నడూ లేని విధంగా ఇంటెన్స్, యాక్షన్ అవతార్‌లో చూపించారు. సిద్ధార్థ నుని కెమెరా పనితనం అద్భుతంగా వుంది, జివి ప్రకాష్ కుమార్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంధిల్ త్యాగరాజన్,అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు.

# 26న శివ కార్తికేయన్ అయలాన్



శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె. రాజేష్ నిర్మించగా... ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. అయలాన్ అంటే ఏలియన్. ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావడం ఇదే తొలి సారి. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 26న తెలుగులో విడుదల చేయనున్నట్లు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్న గంగ ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ తెలియజేసింది. తెలుగులోనూ సూపర్ డూపర్ హిట్ అందుకున్న 'వరుణ్ డాక్టర్' సినిమా తర్వాత శివ కార్తికేయన్, కెజెఆర్ స్టూడియోస్, గంగ ఎంటర్‌టైన్మెంట్స్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇది. తమిళనాడులో అయలాన్ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. కేవలం నాలుగు రోజుల్లో రూ .50 కోట్లు కలెక్ట్ చేసింది. ఈ వారంలో వంద కోట్ల మార్క్ చేరువ కానుంది. శివ కార్తికేయన్ నటనతో పాటు కామెడీ, సినిమా కాన్సెప్ట్ తమిళ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫిక్షన్ యూనివర్స్ కాన్సెప్ట్ కావడంతో తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలు కూడా సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కోటపాడి జె. రాజేష్ మాట్లాడుతూ "హాలీవుడ్ స్థాయికి ఏమాత్రం తీసిపోని సినిమా భారతీయ ప్రేక్షకులకు అందించాలని క్వాలిటీ విషయంలో మీ టీమ్ ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఎక్కువ వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉండటంతో, ఆ వర్క్ కంప్లీట్ కావడానికి సుమారు రెండేళ్లు పట్టింది. తమిళ ప్రేక్షకుల ఆదరణ చూశాక మా కష్టాన్ని మర్చిపోయాం. అంత సంతోషంగా ఉంది. ఏఆర్ రెహమాన్ గారి పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ది గోట్ లైఫ్ సెకండ్ పోస్టర్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం). హాలీ వుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకు ల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయా ళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.

ఇవాళ ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా నుంచి సెకండ్ పోస్టర్ ను బాలీవుడ్ స్టార్ హీరో రన్వీర్ సింగ్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. 'ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా..' అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సంద ర్భంగా క్యాప్షన్ రాశారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ ఎమోషనల్ గా ఉంది. ఒక ఆశతో సుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్న కథానాయకుడి భావోద్వేగం అంతా ఆయన మొహంలో కనిపిస్తోంది. నజీర్ క్యారెక్టర్ లో పృథ్వీరాజ్ సుకుమారన్ ఎంతగా ఒదిగిపోయారో ఈ పోస్టర్ చూపిస్తోంది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి



విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం)లో చూపించబో తున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడా రిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావడం విశేషం.

# శ్రీయ.. దరహాసం



# అజయ్‌గాడు స్ట్రీమింగ్

భారతదేశంలో అత్యంత వేగవంతంగా అభివృద్ధి చూస్తున్న వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్ జీ5 తనదైన గుర్తింపును సంపాదించుకోవటమే కాకుండా పలు భాషల్లో వైవిధ్యమైన కంటెంట్స్ను అందిస్తూ ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందిస్తోంది. ఇప్పటికే పలు చిత్రాలను ఆడియెన్స్‌కు అందించిన జీ 5 ఇప్పుడు డైరెక్ట్ డిజిటల్ మూవీగా అజయ్‌గాడు చిత్రాన్ని అందిస్తోంది. ఈ సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు అజయ్



కర్తుర్వర్. అజయ్ కుమార్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందించారు. చందన కొప్పిశెట్టి సంయుక్తంగా నిర్మించారు. అజయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన అజయ్‌గాడు మూవీలో బిగ్ బాస్ తెలుగు ఫేమ్ భానుశ్రీ, రోడీస్ విన్నర్ శ్వేత మెహతా కీలక పాత్రల్లో నటించారు. ప్రాచీ టక్కర్, అభయ్ బేతిగంటి, జయశ్రీగారు, యద్దం రాజు తదితరలు ఇతర పాత్రల్లో నటించి మెప్పించారు. అజయ్‌గాడు సినిమా అజయ్ అనే వ్యక్తికి సంబం ధించిన కథ. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి అజయ్. రోజురోజుకీ మారిపోతున్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, డబ్బు, పేరు, ప్రేమ వంటి వాటిని తెలుసుకోవడానికి ఇబ్బందిపడుతుంటాడు. వీటన్నిటినీ వదిలేయాలనుకున్న అతను ఒకానొక సందర్భంలో శ్వేతను స్ఫూర్తిగా ప్రేమిస్తాడు. ఆమె డ్రగ్స్‌కు బానిస అయిన మెడికో.

# జనవరి 26న మెకానిక్

శ్రీ నాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ-రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్. ముని సహేకర దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే, డెలాగ్స్, పాటలు కూడా రాశారు. ఎం. నాగ మునెయ్య (మున్నా) నిర్మాత. నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు. ఈనెల 26న విడుదల కానున్న ఈ చిత్రం ఆడియో సూపర్‌హిట్ అయింది. టి'సిరీస్ ద్వారా విడుదలెన ఆడియో 10 మిలియన్లకు దగ్గరగా వెళ్లి రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత లక్ష్మి భూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్మాత మున్నా మాట్లా డుతూ... సినిమాలంటే నాకున్న ప్యాషన్ ఇక్కడిదాకా తీసుకొచ్చింది. మచి జీతం వచ్చే ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టి ఈ సినిమా నిర్మాణాన్ని చేపట్టాను. అది రిస్క్ అని నాకూ తెలుసు. కానీ ఇప్పుడు మా సినిమా ఆడియో టి'సిరీస్ వంటి ప్రఖ్యాత సంస్థ తీసుకోవడం, వారి చార్ట్‌బస్టర్‌లో మా మెకానిక్ ఆడియో దూసుకు పోవడంతో ఆ రిస్క్కు తగిన ఫలితం దక్కింది అనిపిస్తోంది. మా సహ నిర్మాతలు నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండరాశి ఉపేందర్ల సహకారం వల్లనే మంచి సినిమా నిర్మించ గలిగాను. వారికి నా థ్యాంక్స్. వారి సహకారం వల్లనే మా మెకానిక్ సినిమాను జనవరి 26న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తున్నాం అని అన్నారు. దర్శకుడు ముని సహేకర మాట్లాడుతూ... మంచి చిత్రం రావాలంటే మంచి నిర్మాత దొరకాలి. నాకు మంచి నిర్మాతలే కాదు.. గట్స్ ఉన్న నిర్మాతలు దొరికారు. దేనికి ఎంత అవుతోంది అని ఆలోచించకుండా ఖర్చు పెట్టారు. వినోద్ యాజమాన్యగారు పాటల విషయంలో తన స్వంత సినిమా అన్నట్టుగా ప్రాణం పెట్టి పనిచేశారు. ఆడియో లాగే సినిమా కూడా26న రిలీజ్ అయి, మా అందరికీ మంచి విజయాన్ని అందిస్తుంధని ఆశిస్తున్నా అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044